


మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

# ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యం పై అన్నదాతల ఆగ్రహం

**-మెదక్-సంగారెడ్డి ప్రధాన రహదారిపై ధర్నా**



ధర్నా చేస్తున్న రైతులు

**కొల్చారం, మే18 ప్రభాతవార్త:**
ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యం పై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కష్టపడి పండించిన ధాన్యం రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద ఉండడం, లారీల కొరత ఏర్పడటంతో ఎనగండ్ల గ్రామ రైతులు మెదక్-సంగారెడ్డి ప్రధాన రహదారిపై దుంపలకుంట చౌరస్తా వద్ద ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. కొ ల్చారం మండల పరిధిలోని ఎనగండ్ల రైతు సేవా సంఘం కొనుగోలు కేంద్రంలో లారీల కొరతతో ధాన్యం కొనుగోలు ప్రక్రియ నెమ్మదిగా సాగుతుంది. లారీల కొరత ఏర్పడటంతో కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యం బస్తాలు నిలిచిపోతున్నాయి. దీంతో ఆగ్రహించిన రైతులు మెదక్-సంగారెడ్డి ప్రధాన రహదారిపై దుంపలకుంట్ల చౌరస్తా వద్ద ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. సంఘటన స్థలానికి చేరుకున్న కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్, తహశీల్దార్ గాఫర్ మియా, ఆర్ఐ ప్రభాకర్‌లు లారీల సమస్యను పరిష్కరిస్తామని రైతులకు నచ్చజెప్పి సమస్యపై రైస్ మిల్లర్ల యజమానులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతు కాశీనాథ్ మాట్లాడుతూ లారీల కొరత ఏర్పడటంతో కొనుగోలు కేంద్రాల వద్ద తూకం వేసిన ధాన్యం మొలకెత్తుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఘనంగా ప్రారంభమైన క్రైస్తవ జాతర

**జహీరాబాద్, మే 18, ప్రభాతవార్త:**
పట్టణంలోని అల్లిపూర్‌లోని మెథడిస్టు 94వ క్రైస్తవ ఉజ్జీవ జాతర ఉత్సవాలను శనివారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, ఎఫ్‌డిసి చైర్మన్ గిరిధర్‌రెడ్డిలు శుక్రవారం రాత్రికి ప్రారంభించారు. జాతరను పురస్కరించుకుని నియోజకవర్గంలోని ఆయా గ్రామాల నుంచి క్రైస్తవులు జెండాలతో ఊరేగింపుగా చర్చి వద్దకు చేరుకుని జాతరలో పాల్గొన్నారు. జాతర ఉత్సవాలకు చేరుకున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు, ఎఫ్‌డిసి చైర్మన్ గిరిధర్‌రెడ్డిలకు జాతర నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. జాతర ఉత్సవాల్లో భాగంగా శనివారం ఆరాధన కార్యక్రమాలు నిర్వహించారు. జాతర ఆవరణలో క్రీడా పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో డిఎస్ జాన్ వెస్లీ, జిల్లా నాయకులు సరీన్ జాన్, జిల్లా కార్యదర్శి వైఎస్ రవికుమార్, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంత నవీన్, శేఖర్, శుక్లవర్ధన్‌రెడ్డి, నతనేయల్, పట్లోళ్ల నాగిరెడ్డి, కిరణ్‌గౌడ్, కె జగదీశ్వర్‌రెడ్డి, పాస్టర్లు, క్రైస్తవ పెద్దలు పాల్గొన్నారు.

# తాగిన మైకంలో లారీని అతివేగంగా నడిపి భీభత్సం సృష్టించిన డ్రైవర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
తాగిన మైకంలో లారీని అతివేగంగా నడిపి ఓ లారీ డ్రైవర్ జిల్లా కేంద్రంలోని బిజెఆర్ చౌరస్తాలో శనివారం భీభత్సం సృష్టించారు. సూర్యపేట జిల్లా కోదాడకు చెందిన లారీ డ్రైవర్ జిల్లా కేంద్రంలో సరుకులు దింపి తిరిగి వెళ్తున్న సమయంలో తాగిన మైకంలో లారీని అతివేగంగా అజాగ్రత్తగా నడపడంతో బిజెఆర్ చౌరస్తాలోని బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహం చుట్టూ ఏర్పాటు చేసిన ఫౌంటేషన్‌లోకి లారీ దూసుకెళ్లింది. లారీ దూసుకెళ్లిన సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. బిజెఆర్ చౌరస్తా ఎప్పుడు వాహనాలు రాకపోకలు, ప్రజలతో రద్దీగా ఉంటుంది. లారీ అతివేగం వచ్చి ఫౌంటేషన్‌లోకి వెళ్లిన సమయంలో ఎవరూ లేకపోవడంతో చూపరులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న వన్ టౌన్ పోలీసులు లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

# తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



వర్షానికి తడిసిన ధాన్యంను పరిశీలిస్తున్న బ్యాగరి వేణు



తడిసిన వరి ధాన్యం పరిశీలిస్తున్న నాయకులు

**గజ్వేల్, మే 18 (ప్రభాతవార్త):**
తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు డిమాండ్ చేశారు. శనివారం గజ్వేల్ మండలం జాలిగామ, బయ్యారం గ్రామాల్లో అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం అకాల వర్షానికి నీటిపాలు కావడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. అప్పుచేసి పంటలను సాగు చేస్తున్న రైతులు అప్పులు ఎలా తీర్చాలో తెలియక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు క్వింటాల్ ధాన్యానికి రూ.500 బోనస్ వెంటనే చెల్లించాలన్నారు.

**కోహెడ మండలంలో..**

**కోహెడ, మే 18, ప్రభాతవార్త:** అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాలలో తడిసిన, మొలకెత్తిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఖమ్మం వేంకటేశం డిమాండ్ చేశారు. మండల పరిధి లోని వరుకోలు గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాంలో తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని శనివారం పరిశీలించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ల వేగవంతం చేయకపోవడంతోనే అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోవడంతో పాటు మొలకెత్తిందన్నారు. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించడంతో పాటు రూ.500 బోనస్ చెల్లించాలన్నారు. కాంగ్రెస్ సర్కారుకు రైతుల పట్ల ఏ మాత్రం ప్రేమ లేదన్నారు. తడిసిన ధాన్యంతో పాటు మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుంటే రైతుల పక్షణ అందోళనలు చేస్తామన్నారు. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పిల్లి నర్సయ్యగౌడ్, రామంచ రాంచ ంద్రారెడ్డి, కక్కర్ల దామోదర్‌గౌడ్, బత్తిని రమేష్‌గౌడ్, అలెటి కిష్టారెడ్డి, సంతోష్, పర్శరాములు, అజయ్, శ్రీనివాస్, పవన్‌కళ్యాణ్, మురళి, రామస్వామి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అందించి ఆదుకోవాలి

**-నిరసన వ్యక్తం చేసిన దుబ్బుల కొలువు కళాకారులు**



నిరసన వ్యక్తం చేస్తున్న దుబ్బుల కొలువు కళాకారులు

**పాపన్నపేట, మే 18, ప్రభాతవార్త:** దుబ్బుల కొలువు కళాకారులు తెలంగాణ ప్రభుత్వం గుర్తింపు కార్డులు అందించి సంక్షేమ పథకాలు అందుకునేలా తగు చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేల్లెల బాలకృష్ణ సూచించారు. శనివారం మండలంలోని ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయంలో దుబ్లు కొలువు కళాకారులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో తమను ఆదుకోవాలని కళాకారులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణలో దుబ్బుల కొలువు వృత్తి చేస్తూ తరతరాలుగా ప్రధాన జీవనాధారంగా 5వేల కుటుంబాలు ఉపాధి పొందుతున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం భాష సాంస్కృతిక శాఖ నుంచి గుర్తింపు కార్డులు అందించి కళాకారులకు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమకు నేటి వరకు ప్రభుత్వాల నుంచి ఎలాంటి లబ్ధి పొందలేదని విచారం వ్యక్తం చేశారు. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలు తమ కళా ప్రదర్శనలు తికలించి గుర్తింపు కార్డులు అందచేస్తామని చేసిన హామీ నేటికి నెరవేరవేరలేదన్నారు. కళాకారుల సంక్షేమానికి వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. కళాకారులు నైపుణ్యం పెంచుకునేందుకు శిక్షణ శిబిరాలను ప్రభుత్వం నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కోశాధికారి బోగిరి సదానంద్, కరీంనగర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జనగారి లక్ష్మణ్, సౌతాకారి సంపత్, పెద్దపల్లి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గిరుగుల సమ్మయ్య, సౌతాకారి రవీందర్, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బామిని రాజ్‌కుమార్, భామండ్లపల్లి నాందేవ్, మంచిర్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జునగరి నారాయణ, జునగరి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానిగా నరేంద్ర మోడీ హ్యాట్రిక్ పక్కా

**-మెదక్ అభ్యర్థి భారీ మోజారిటీతో గెలవడం ఖాయం**
**-రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిచి తీరుతాం**
**-బిజెపి అసెంబ్లీ నినియోజకవర్గ ఇన్‌ఛార్జి పంజా విజయ్ కుమార్**



విలేకరులతో మాట్లాడుతున్న పంజా విజయ్ కుమార్

**మెదక్ మున్సిపాలిటీ, మే18 ప్రభాతవార్త:**
దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ అసెంబ్లీ నియోజవకర్గ ఇన్‌ఛార్జి, నిజాంపేట జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం మెదక్ పట్టణంలోని బీజేపీ అసెంబ్లీ కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలా గెలువాలనే దానిపై చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మెదక్ బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు భారీ మెజారిటీతో గెలవడం ఖాయమన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు ఒక్కటై బీజేపీని ఓడించేందుకు తెర లేపాయని విమర్శించారు. వారి ప్రలోభాలను ఎప్పటికప్పుడు కాషాయ సైనికులు తిప్పికొట్టారన్నారు. 400 పై చిలుకు స్థానాల్లో బీజేపీ గెలవబోతుందని ఆయన జోస్యం చెప్పారు. పదేండ్లలో నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లారని ఆయన పేర్కొన్నారు. దేశం సుభిక్షంగా ఉండాలంటే మోడీ మరోసారి ప్రధాని కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు తప్పుడు ప్రచారాలను తెలంగాణ ప్రజలు నమ్మలేరన్నారు. మెజారిటీ ప్రజలు బీజేపీకి ఓటు వేశారని, తెలంగాణలో మెజారిటీ స్థానాలను బీజేపీ కైవలం చేసుకుంటుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల కోసం నాయకులను, క్యాడర్‌ను సమాయత్తం చేస్తున్నట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి వచ్చిన సందన చూశాక స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా కోశాధికారి కల్కి నాగరాజు, బీజేవైఎం జిల్లా మాజీ అధ్యక్షులు ఉదయ్, పట్టణ ప్రధాన కార్యదర్శులు సుంకోజి రాజు, ఆకుల రాము, రామాయంపేట మండల మాజీ అధ్యక్షులు రమేష్, మెదక్ మండల మాజీ అధ్యక్షులు జనార్ధన్, పట్టణ మాజీ అధ్యక్షులు లోకేష్, జిల్లా నాయకులు అంకం శ్రీనివాస్, ఉపేందర్, మనోహర్, రాజేందర్, భరత్, నవీన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతుల పక్షాన పోరాటం చేద్దాం

**- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
రైతులు పండించి వరి ధాన్యం చివరి గింజ కొనుగోలు చేసే వరకు అండగా నిలువాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం అయన ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. అరుగాలం కష్టపడ్డ రైతులకు కష్ట కాలంలో అండగా ఉండాలన్నారు. రైతులను అగం చేస్తూ అరి గోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతుల పక్షాన పోరాటం చేద్దామన్నారు. పూటకో మాట మాట్లాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ఎండగడుదామన్నారు. రైతులకు రూ.500 బోనస్ చెల్లించే వరకు పోరాటం చేద్దామన్నారు. ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు తీరును రైతుల ఇబ్బందులను తెలుసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోళ్ల వేగవంతం చేసేలా అధికారులతో సమన్వయం చేయాలన్నారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేసేలా చూడాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చివరి గింజ వరకు కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర చెల్లించిందన్నారు. కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు వచ్చిన తన దృష్టికి తేవాలన్నారు.

# టిజిగా మార్చాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్ మను చౌదరి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
ప్రభుత్వ వివిధశాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పోరేషన్లు, ఏజెన్సీలు పేర్లలో టిఎస్ బదులుగా టిజిగా మార్చాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అధికారులను అదేశించారు. శనివారం అయన మాట్లాడుతూ ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర అబ్రివియేషన్స్ సూచించే టిఎస్ స్థానంలో టిజిని వినియోగించేందుకు కేంద్రం అనుమతిస్తూ గెజిట్ జారీ చేసినట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వ వ్యవహారాల్లో టిఎస్‌కు బదులుగా టిజిని వినియోగించేందుకు అనుమతి జారీ చేసినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంస్థలు, పీఎస్‌యులు, ఏజెన్సీల పేర్ల ముందు టిఎస్‌కు బదులు టిజిగా మార్చాలని అదేశించారు. జిల్లాలోని పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, ఏజెన్సీలు, స్వయం ప్రతిపత్తిగల సంస్థలు, ప్రభుత్వ సంస్థలన్నీ ఇకపై వాటి పేర్లను టిజితో ప్రారంభమయ్యేలా మార్చుకోవాలన్నారు. అధికారిక కమ్యూనికేషన్లన్నింటిపై టిఎస్ స్థానంలో టిజిగా మార్చుకోవాలన్నారు. శాఖల ద్వారా భవిష్యత్తులో నిర్వహించే ఉత్తర, ప్రత్యుత్తరాలలో టిఎస్‌కు బదులు టిజిని ముద్రించాలన్నారు. ఈనెల 25లోపు తీసుకున్న చర్యలపై అన్ని శాఖల అధికారులు నివేదికలు పంపాలని అట్టి నివేదికలు క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లు కలెక్టర్ అన్ని శాఖల అధికారులకు సూచించారు.

# లోక్ అదాలత్‌ను విజయవంతం చేసుకుందాం

**-వకీల్‌సాబ్, బ్యాంక్ అధికారులతో న్యాయమూర్తి**



లోక్ అదాలత్ నిర్వహణపై న్యాయవాదులకు సూచనలు చేస్తున్న న్యాయమూర్తి సూరి కృష్ణ

**జహీరాబాద్, మే 18, ప్రభాతవార్త:** జూన్ 8న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకునేలా ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని సీనియర్ సివిల్ జడ్జి సూరి కృష్ణ సూచించారు. శనివారం పట్టణంలోని కోర్టు ఆవరణలో న్యాయవాదులు, ఆయా బ్యాంక్ అధికారులతో న్యాయమూర్తి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. లోక్ అదాలత్ కలిగే ప్రయోజనాలపై కక్షిదారులకు, బ్యాంకు ఖాతాదారులకు అవగాహన పర్చి రాజీ మార్గంలో కేసులు పరిష్కరించుకునే తగు చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంక్ ఖాతాదారులు వన్‌టైం సెటిల్‌మెంట్ పద్ధతిలో పరిష్కరించుకోవాలన్నారు. సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్, న్యాయవాదులు సోమశేఖర్, జగన్, బ్యాంక్ అధికారులు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు కూల్చివేత



అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న అధికారులు

**పటాన్‌చెరు,మే18,ప్రభాతవార్త:**
జిన్నారం మండలం బోల్లారం మున్సిపల్ పరిధిలోని 296 ఆసాని కుంట,265 కోమటికుంటలో గత కొన్ని నెలలుగా నిర్మించిన అక్రమ నిర్మాణాలను శనివారం రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ శాఖల అధికారలు సంయుక్తంగా పాల్గోని పోలీసుల బందోబస్తు నడుమ భారీ సంఖ్యలో నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ భూములను, చెరువులను కుంటలను కబ్జాచేయాలని ప్రయత్నించిన.. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదన్నారు. ఆ కబ్జాలను నిర్మాణాలను తోలగించడమే కాకుండడా సంబంధితులపై చట్టరీత్యా చర్యలను తిసుకొని క్రిమినల్ కేసులను సైతం నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల తాసీల్దార్ బిక్షపతి, మున్సిపల్ కమిషనర్ మంగతాయరు, ఇరిగేషన్ ఏఈ దిలిప్, ఆర్ఐ జయప్రకాష్ నారాయణ, టౌన్ ప్లానర్ పవన్, అధికారులు సిబ్బంది పాల్గోన్నారు.

# డిసిఎంలో అక్రమంగా తరలిస్తున్న 140 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
వరంగల్ నుంచి సిద్దిపేట మీదుగా టిఎస్05యుబి-1232 నంబరుగల డిసిఎంలో 140 క్వింటాళ్ల రేషన్ బియ్యం అక్రమంగా హైదారాబాద్ తరలిస్తున్నారని వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు శనివారం సిద్దిపేట త్రీ టౌన్, టాస్క్‌ఫోర్స్ లు పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. వరంగల్ నుంచి సిద్దిపేట మీదగా రాజీవ్ రహదారిపై వెళ్తున్న డిసిఎంను పట్టుకోగ అందులో 140 క్వింటాళ్ల రేషన్ బియ్యం అక్రమంగా హైదారాబాద్‌కు తరలిస్తున్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. హుజురాబాద్ మండలం శాలపల్లి గ్రామానికి చెందిన గద్దల రవివర్మ, నాగరాజు, తిరుపతి, శ్రీను మరో ఇద్దరు కలిసి వరంగల్, సిద్దిపేట చుట్టుపక్కల గ్రామాలలో రేషన్ బియ్యం తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్మడానికి హైదారాబాద్ తరలిస్తున్నారని పోలీసులు తెలిపారు. ఈ మేరకు త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ గ్రామాల్లో, పట్టణాల్లో రేషన్ బియ్యం, ఇసుక నిల్వ చేసిన అక్రమ రవాణా చేసిన చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినవెంటనే సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ అధికారులు 8712667445, 8712667446, 8712667447లకు సమాచారం అందించాలన్నారు.

# పిచ్చికుక్క దాడిలో ముగ్గురు చిన్నారులకు తీవ్ర గాయాలు

**కల్హేర్, మే 18 ప్రభాతవార్త:**
కల్హేర్ మండల పరిధిలోని మార్ది గ్రామంలో పిచ్చికుక్కల దాడిలో ముగ్గురు చిన్నారులకు తీవ్ర గాయాలయ్యాయి. మార్ది గ్రామానికి చెందిన ఆయా కాలనీలకు చెందిన చిన్నారులు అడుకుంటుండగా పిచ్చికుక్కలు దాడి చేసి తీవ్రంగా దాడి చేశాయి. చిన్నారులకు చుట్టు ముట్టి ముఖం పైన ఇతర బాగాలపై తీవ్రంగా కరిచింది. చిన్నారులకు చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు.

# ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు



వాసవి మాతకు పూజలు చేస్తున్న ఆర్యవైశ్య మహిళలు

**నారాయణఖేడ్ టౌన్, మే 18, ప్రభాతవార్త:** పట్టణంలోని వాసవి మాత ఆలయంలో శనివారం అమ్మవారి జయంతి వేడుకలను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఆలయంలో అమ్మవారికి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలు అమ్మవారిని అందంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పురోహితులు మోహన్‌జ్యోషి వేద మంత్రాలు వల్లిస్తుండగా భక్తులు పూజలు నిర్వహించారు. అమ్మవారికి డోలోరోహణం, కుంకుమార్చన, వాసవి వ్రతాలు, సహస్ర పారాయణం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మాత జీవిత వృత్తాంతాన్ని వివరించారు. అమ్మవారికి ఆర్యవైశ్య మహిళలు భక్తి శ్రద్ధతో ఒడి బియ్యం సమర్పించి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహా ప్రసాదాన్ని అందించారు.

**జహీరాబాద్ పట్టణంలో**

**జహీరాబాద్, మే 18, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణంలో శనివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో అమ్మవారి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం మహిళలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని మహిళలు పాటలను ఆలపిస్తూ వాసవి మాతకు డోలారోహణ (తొట్టెల) కార్యక్రమాన్ని నిర్వహించారు. అందంగా ముస్తాబు చేసిన పల్లకిలో సాయంత్రం పట్టణంలోని పుర వీధుల గుండా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు. ప జయంతి ఉత్సవాలకు హాజరైన భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెజుగం రాజగోపాల్, ప్రధాన కార్యదర్శి నామ రవికిరణ్, కోశాధికారి అల్లాడి కృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్లు అల్లాడి నర్సింలు, మంకాల్ సుభాష్, గ్రీన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కల్వ చంద్రశేఖర్, ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్ష, కార్యదర్శులు, మహిళలు పాల్గొన్నారు.

# 21 నుంచి మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు

**-ఉత్సవాలకు ముస్తామైన ఆలయం**







జాతర ఉత్సవాలకు ముస్తాబైన మల్లికార్జున స్వామి ఆలయం

**అల్లాదుర్గం, మే 18, ప్రభాతవార్త:**
ఈ నెల 21వ తారీఖు నుంచి రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద ఆలయం మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు తగు ఏర్పాట్లు చేస్తున్నారు. మండలంలోని గడిపెద్దాపూర్‌లో కొలువుండి భక్తులతో నిత్యపూజలందుకుంటున్న మల్లికార్జున స్వామి ఆలయాన్ని అందంగా ముస్తాబు చేస్తున్నారు. ఈ నెల 21న మల్లన్నకు, గ్రామ దేవత రేణుక ఎల్లమ్మకు బోనాల సమర్పణ, 22న మల్లికార్జున స్వామికి రేణుక ఎల్లమ్మ ఆలయాల చుట్టూ రంగు రంగుల అలంకరణలతో తయాలు చేసిన జాతర బండ్ల ఊరేగింపు, 23న రాత్రి 9 గంటలకుదేవాలయాల వద్ద లంకా దహనం, 24న వాచీ బండ్ల తిరుగు కార్యక్రమం ఉంటుందన ఆలయ కమిటి బాధ్యులు తెలిపారు. జాతర ఉత్సవాలకు మండలంతో పాటు పరిసర మండలాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకోనుండటంతో భక్తుల సౌకర్యార్థం తగు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జాతర ఉత్సవాల్లో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటి బాధ్యులు సూచించారు.

# రైస్‌మిల్ యజమాన్యాలు సహకరించాలి



శివసాయి రైస్‌మిల్‌ను తనిఖీ చేస్తున్న జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్

**నర్సాపూర్ రూరల్,మే18,ప్రభాతవార్త:** స్థల లభ్యతను బట్టి వెంట వెంటనే లారీలు ఖాళి చేసి కొనుగోళ్లు సజావుగా జరగడానికి సహకారం అందించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని శివసాయి, వెంకటేశ్వర,సాయి క్రిష్ణ,తిరుమల,సాయి వెంకటేశ్వర రైస్ మిల్‌ను ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో రైస్ మిల్‌లో ఖాళీ స్థలం, ఎంత లభ్యత ఉన్నదనే దానిపై మిల్లుల సామార్థ్యాలను పోల్చి చూడడం జరిగిందన్నారు. లారీలను వెంటనే ఖాళి చేసి కోనుగోళ్ళకు సహకరించాలని ఆయన రైస్ మిల్ యజమానులకు సూచించారు. అలాగే బ్రాహ్మణపల్లి కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి అక్కడ ఉన్న ధాన్యం నిలువ, కొనుగోలు ప్రక్రియను,వివరాల నమోదును తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మెనేజర్ మోహన్, ఎపీఎం గౌరీశంకర్, సీసీలు దేవిసింగ్, భాగ్య, సిఏలు పర్వతాలు పాండు, శైలజ కమిటీ మెంబర్లు లావణ్య, లక్ష్మీలు పాల్గోన్నారు.

# స్ట్రాంగ్ రూంల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

స్ట్రాంగ్‌రూం వద్ద భద్రతా సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**-ఈవిఎంలపై ప్రత్యేక నిఘా ఉంచాలి**

**: కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**హైదరాబాద్, మే 18,ప్రభాతవార్త:** ఈవిఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్‌రూంల వద్ద భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం నాంపల్లి ఎగ్జిబిషన్‌గ్రౌండ్‌లోని కమలా నెహ్రూ పాలిటెక్నిక్ కళాశాలలో చార్మినార్ అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించిన ఈవిఎంలను భద్రపరచిన స్ట్రాంగ్ రూంల వద్దపోలీస్ భద్రతా, సిసి కెమెరాల పనితీరు, పోలీస్ సిబ్బంది నిర్వాహణను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్ట్రాంగ్‌రూంల వద్ద భద్రతా కట్టుదిట్టంగా ఉండాలని ,నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్‌వో ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి : జిల్లా ప్రదాన న్యాయమూర్తి లక్ష్మిశారద



నర్సాపూర్ కోర్టు ఆవరణలో మొక్కలు నాటుతున్న జిల్లా ప్రదాన న్యాయమూర్తి పి.లక్ష్మిశారద ,నర్సాపూర్ కోర్టు సివిల్ జడ్జి కె.అనిత తదితరులు

**నర్సాపూర్ మే, 18. ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించవల్సిన అవసరం ఎంతైనా ఉందని మెదక్ జిల్లా ప్రదాన న్యాయమూర్తి పి.లక్ష్మిశారద సూచించారు. శనివారం నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ను సందర్శించారు.ఈ సందర్బంగా పోలీస్ గౌరవ వందనంతో జిల్లా ప్రదాన న్యాయమూర్తి పి.లక్ష్మిశారద ను నర్సాపూర్ న్యాయమూర్తి జూనియర్ సివిల్ జడ్జి కె..అనిత గౌరవంగా స్వాగతం పలికారు.ఈ మేరకు జిల్లా ప్రదాన న్యాయమూర్తి పి.లక్ష్మిశారద నర్సాపూర్‌కోర్టు ఆవరణలో మొక్కలను నాటారు.ఈ సందర్బంగా జిల్లా ప్రదాన న్యాయమూర్తి పి.లక్ష్మిశారద మాట్లాడుతూ విధ్యార్థి దశ నుండి తమ పుట్టిన రోజు సందర్బంగా మొక్కలు నాటే అలవాటును అలవర్చుకోవాలన్నారు తద్వార మొక్కలు పెద్దవై వృక్షాలుగా ఎదిగి మనకు ప్రాణవాయువును ఇస్తు పండ్ల ఫలాలను అందిస్తాయని అన్నారు. ఎవ్వరు కూడ చెట్లను నరకవద్దని చెట్లను పరిరక్షించుకోవాలని సూచించారు.అనంతరం నర్సాపూర్ బార్‌అసోసియేషన్ అధ్యక్షులు దాసరి శ్రీధర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ ప్రదాన కార్యదర్శి ,శ్రీనివాస్‌రెడ్డి, బార్ సోషల్ మెంబర్స్ సమిష్టిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మిశారద ను ఘనంగా సన్మానించి మెమోంటో లను అందజేశారు. ఈకార్యక్రమంలోపబ్లిక్ ప్రాసిక్యూటర్ నర్సాపూర్ ఆర్ .రాఘువేందర్,అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఈ.సత్యనారాయణ,బార్‌అసోసియేషన్ ప్రదాన కార్యదర్శి ఆర్. శ్రీనివాస్‌రెడ్డి,నర్సాపూర్ సిఐ జాన్‌రెడ్డి,ఎస్ఐ పుష్పరాజ్,లీగల్‌సర్వీస్ న్యాయవాది స్వరూపరాణి, కోర్టు సిబ్బంది, కోర్టుపోలీస్ కానిస్టేబుల్ లు పాల్గొన్నారు.

# విజృంభిస్తున్న అంటువ్యాధులు

## -గొంతు వాపులతో ప్రబలతున్న మమ్స్

**హైదరాబాద్, మే 18 ప్రభాతవార్త**

నగరంలో అంటువ్యాధులు విజృంభిస్తున్నాయి. ఒకరి నుండి మరొకరికి చాలా వేగంగా విస్తరిస్తున్నాయి.ముఖ్యంగా మిజిల్స్, మమ్స్, రెబెల్లా అంటువ్యాధులు పెరుగుతున్న ప్రభుత్వ చర్యలు కనిపించడం లేదు. మీజిల్స్, మమ్స్,రుబెల్లా (ఎంఎంఆర్) కోసం కంబైన్డ్ లైవ్ వ్యాక్సిన్‌ను ప్రపంచవ్యాప్తంగా పిల్లల రోగనిరోధకత కోసం విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. అయితే నగరంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎంఎంఆర్ వ్యాక్సిన్ కొరత తీవ్రంగా ఉంది.కేవలం ప్రైవేటు ఆస్పత్రు ల్లోనే అందుబాటులో లభిస్తున్నాయి. ఎంఎంఆర్ కంబైన్డ్ వ్యాక్సిన్ మూడు ఇన్ఫెక్షన్‌ల కోసం పిల్లలలో ఏకకాలంలో తగిన రోగనిరోధక ప్రతిస్పందనను రేకెత్తిస్తుంది. అలాగే ప్రస్తుత రోగనిరోధక వ్యూహాల అమలును సులభతరం చేస్తుంది. అయితే ఇంత కీలకమైన ఈ వ్యాక్సిన్లు ప్రభుత్వ ఆసుపత్రుల్లో దొరక డం లేదు. దీంతో తల్లిదండ్రులు చాలా వరకు తమ పిల్లలకు ఎంఎంఆర్ వ్యాక్సి న్లు ఇవ్వకపోవడంతో మీజిల్స్, మమ్స్, రుబెల్లా కారక వైరస్ వ్యాధులు విస్తరి స్తున్నాయి.ఎంఎంఆర్ వ్యాక్సిన్ పిల్లలకు మూడు విడతల్లో ఇస్తారు. 9నెలలు, 15 నెలలు, 5సంవత్సరాల వయసుగల పిల్లలకు విడతల వారిగా ఎంఎంఆర్ వ్యాక్సిన్ ఇస్తారు.

**మమ్స్:** మమ్స్(గవదబిళ్ళలు) వ్యాధి వ్యాధిమిక్సో వైరస్ పరోటైడిస్ అనే వైరస్ వల్ల ఈ వ్యాధి వస్తుంది. ఇది అంటు వ్యాధి. ఈ వైరస్‌లో ఆర్ఎన్ఎ జన్యుపదార్థంగా ఉంటుంది. గవదబిళ్లల్లో చెవికి ముందు ఉండే లాలాజల గ్రంథి అయిన పెరోటిడ్ గ్రంథి వాచి నొప్పిగా ఉంటుంది. జ్వరం, తలనొప్పి, చెవినొప్పి, ఆహా రం మింగడంలో కష్టంగా ఉండటం ఈ వ్యాధి లక్షణాలు.నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పిట్స్, మెదడు వాపు వచ్చే ప్రమాదం ఉంది. రోగి తుమ్మడం, దగ్గడం ద్వారా వైరస్‌లు ఇతరులను వ్యాపిస్తాయి. ఎం.ఎం.ఆర్ టీకాను ఇవ్వడం ద్వారా దీన్ని రాకుండా నివారించవచ్చు.ఇది పిల్లలకు ఎక్కువగా వస్తోంది. ఒకరి నుండి మరోక రికి శరవేగంగా విస్తరిస్తోంది.మమ్స్ వ్యాధితో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఎక్కువగా కేసులు నమోదు అవుతున్నాయి.ఈ వ్యాధి రాకుండా ఎంఎంఆర్ అనే టీకాను ఇస్తారు.అయితే ఈ టీకా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉండడం లేదు.

**మీజిల్స్:** పారామిక్సో వైరస్ వల్ల మీజిల్స్ వైరస్ వస్తుంది. ఇది అంటు వ్యాధి. దగ్గు, జ్వరం, జలుబు, కళ్లు ఎరుపెక్కి నీరు కారడం మొదలైనవి ఈ వ్యాధి ప్రారంభ లక్షణాలు. దీని తర్వాత 3-7 రోజులకు ముఖంపై ఎర్రటి పూత ప్రారంభమై క్రమంగా శరీరమంతా వ్యాపిస్తుంది. ఈ పూత 4-7రోజుల వరకు ఉండి క్రమంగా తగ్గుతుంది. వ్యాధిగ్రస్తుల శరీరంపై పూత కనిపించక ముందే రోగి నుంచి దగ్గు, తుమ్ముల వల్ల వైరస్ ఇతరులకు వ్యాపిస్తుంది. మూడు సంవత్సరాల్లోపు పిల్లల్లో తరచుగా కనిపించినప్పటికీ ఏడాది వయసు నిండని వారిలో ఈ వ్యాధి తీవ్రత ఎక్కువ. వ్యాధి తగ్గిన తర్వాత కూడా కొంతమంది పిల్లల్లో న్యుమోనియా, ఫిట్స్ రావడం లాంటి లక్షనాలు కలుగుతాయి. శరీరంపై దద్దుర్లు, లేదా పూత ప్రారంభమయినప్పటి నుంచి రోగిని నేరుగా ప్రత్యేక గదిలో ఉంచడం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు.

**రుబెల్లా:** రుబెల్లా అనే వైరస్ జలుబు, దగ్గు జ్వరం లాంటి లక్షణాలతో శరీరంలోకి ప్రవేశిస్తుంది. వ్యాధి ఎక్కువగా గర్భం ధరించిన స్త్రీలలో వస్తుంది. దీని ప్రభావంతో శిశువు పుట్టుక లోపాలను ప్రేరేపిస్తుంది. ఈ లోపాలు తీవ్రమైనవి, శాశ్వతమైనవి, పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు, కంటి శుక్లం ఏర్పడటం, చెవుడు, మెంటల్ రిటార్డేషన్ వంటివి ఉంటాయి.

**వ్యాధి ప్రబలకుండా ఏం చేయాలి..**

-వ్యాధి సోకిందనే అనుమానిత వ్యక్తులను క్వారంటైన్‌లో ఉంచడం,వ్యాధి నిర్ధారణ అయితే వేరుగా గదిలో ఉంచి చికిత్స చేయడం,దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు చేతిని, చేతి రుమాలును అడ్డు పెట్టుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. అనేక మంది గుమిగూడిన ప్రదేశాలకు సాధ్యమైనంత వరకు వెళ్లకుండా ఉండటం మంచిది.కనీసం మూడు అడుగులు దూరం పాటించడం, బయటకు వెళ్లేటప్పుడు మాస్కును ధరించడం చేయాలి.వ్యాధి ప్రబలంగా ఉన్న ప్రాంతాలకు వెళ్లినప్పుడు అక్కడ ఉన్న వస్తువులను సాధ్యమైనంత వరకు తాకకుండా ఉండటం,వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, చికిత్స కంటే నివారణ మేలు అనే దాన్ని పాటించడం ద్వారా ఈ వ్యాధి రాకుండా చూసుకోవచ్చని వైద్యులు పేర్కొంటున్నారు.

### వ్యాక్సిన్లను విస్మరిస్తే ఆరోగ్యానికి చేటు

### -డాక్టర్ ఎం.రంగయ్య, చిన్న పిల్లల వైద్యుడు

పిల్లలకు ఇచ్చే సాధారణ టీకాలను నిర్ణీత కాలంలో ఇప్పించేందుకు చాలా మంది తల్లిదండ్రులు వెనుకడుగు వేస్తున్నారు.ముఖ్యంగా ఎంఎంఆర్ వ్యాక్సిన్ వేయించడంలో నిర్లక్ష్యం వహించడం తగదు. ఇటీవల పిల్లలు ఎక్కువగా మమ్స్ వ్యాధి బారిన పడుతున్నారు. ఎంఎంఆర్ టీకాలను పూర్తిగా విస్మరించినా, ఎక్కువ జాప్యం చేసినా పిల్లల్లో వివిధ అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి.ఇతరులు తుమ్మడం, దగ్గడం ద్వారా వైరస్‌లు ఇతరులను వ్యాపిస్తాయి.జ్వరం, గొంతు వాపు వంటి లక్షణాలు వస్తే సకాలంలో వైద్యులను సంప్రదించాలి.





# నగరంలో భారీ వర్షం

## -ఉరుములు, మెరుపులతో వర్షం - పలుచోట్ల ట్రాఫిక్ జామ్

**హైదరాబాద్, మే 18 ప్రభాతవార్త**

నగరంలో వాతావరణం ఒక్కసారిగా మారింది. మండువేసవిలో భారీ వర్షం ముంచెత్తింది. ఏకదాటిగా కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాలు నీటమునగగా, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. నగరంలోని చాలా ప్రాంతాల్లో ఈదురు గాలులు, వడగండ్ల వానతో భారీ వర్షం కురిసింది. పలు చోట్ల ఇళ్లలోకి నీరు చేరి సామాగ్రి తడిచిపోయింది. కొన్ని రోజులుగా మండే ఎండలతో ఇబ్బంది పడిన జనం..వరుణిడి రాక ఉపశమనం కలిగించింది. ఒక్కసారిగా వాతావరణం చల్లబడటంతో వేసవి తాపం నుంచి ప్రజలకు ఊరట కలిగింది. సాయంత్రం దాదాపు గంట సేపు వర్షం కురవడంతో రహదారులు జలమయం కాగా, డ్రైనేజీలు పొంగి ప్రవహించాయి.నగరంలోని మియాపూర్, చందానగర్, శేరిలింగంపల్లి, దుండిగల్, గండిమైసమ్మ, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట, ఎల్బీనగర్, నాగోల్, వనస్థలిపురం, మన్సూరాబాద్ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. బోయిన్‌పల్లి, మారేడుపల్లి, బేగంపేట, ప్యారడైజ్ ప్రాంతాల్లో పాటు చిలకలగూడ, అల్వాల్, జవహర్‌నగర్, ఉప్పల్‌లో వాన జోరుగా కురిసింది. వనస్థలిపురంలో జాతీయ రహదారిపై భారీగా వరద నీరు చేరింది. చింతల్‌కుంట వద్ద వర్షపు నీరు చేరి చెరువును తలపించింది. పనామా-ఎల్బీనగర్ మధ్య వాహనాలు స్తంభించిపోయి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. వర్షంతో రోడ్లపై వాహనదారులు అవస్థలు పడ్డారు. రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈదురుగాలుల వల్ల ముందున్నది కనిపించక వాహనదారులు నెమ్మదిగా ప్రయాణించాల్సి వచ్చింది. రోడ్లపై నీరు నిల్వడంతో ఉద్యోగులు, వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. దాదాపు గంటకు పైగా వర్షం కురవడంతో రహదారులు జలమయం కాగా డ్రైనేజీలు పొంగిపోర్లాయి. పలు చోట్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. దాదాపు అన్ని మార్గాల్లోనూ ట్రాఫిక్ నిలిచిపోయింది.ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద వందలాది వాహనాలు ఆగిపోయాయి. ఈదురుగాలులతో కూడిన వర్షంతో విద్యుత్ సరఫరా బంద్ అయ్యింది. పలుచోట్ల రోడ్లపై చెట్లు విరిగిపడ్డాయి. ఈదురుగాలి తీవ్రతకు రోడ్లపై ఉన్న చిన్న చిన్న దుకాణాలపై ఉన్న కవర్లు ఎగిరిపోయాయి. మరోవైపు మూడు రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.





# మెట్రో రైలు ప్రయాణ వేళల్లో మార్పు లేదు



**హైదరాబాద్ మే 18 ప్రభాతవార్త**

మెట్రో రైలు ప్రయాణ వేళల్లో మార్పులు చేశారంటూ జరుగుతున్న ప్రచారాన్ని హైదరాబాద్ ఎల్అండ్‌టి మెట్రో రైలు అధికారులు ఖండించారు. మెట్రో ప్రయాణ సమయాల్లో ఎలాంటి మార్పు చేర్పులు చేయలేదని, యథావిధిగానే ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు మెట్రో రైళ్లు నడుస్తాయని స్పష్టం చేశారు. ప్రతి శుక్రవారం రాత్రి 11.45 గంటల వరకు, ప్రతి సోమవారం ఉదయం 5.30 గంటల నుంచే రైళ్ల రాకపోకలు మొదలవుతాయనేది ట్రయల్లో మాత్రమే చేశామని, ఇంకా ఆ వేళల్లో ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని ఎల్అండ్‌టి వెల్లడించింది. ప్రయాణికుల రద్దీ, రైళ్లు, ట్రాక్ నిర్వహణ సాధ్యసాధ్యాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికులెవరూ మెట్రో రైళ్ల సమయాల్లో అయోమయానికి గురికావద్దని, యథావిధిగా నిర్థిష్ట సమయానికే రాకపోకలు ఉంటాయని సూచించింది.

# జిహెచ్‌ఎంసి కాంట్రాక్టర్ల పోరుబాట

**-1350 కోట్ల పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్**

**-బిల్లులు చెల్లించే వరకు పనులు చేయబోమని అల్టిమేటం**




**హైదరాబాద్, మే 18,ప్రభాతవార్త:**

జిహెచ్‌ఎంసి కాంట్రాక్టర్లు పోరాబాట పట్టారు. బకాయిలు చెల్లిస్తేనే పనులు జరుపుతామని, కొత్తగా వచ్చే ఏపనులు చేయబోమని తెలిపారు. ఈనేపథ్యంలో శనివారం నుంచి బందుకు పిలుపునిచ్చారు. జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలోని అసోసియేషన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి బంద్‌కు గల కారణాలను వివరించారు. ఇప్పటికే పూర్తి చేసిన పనులకు 1,350కోట్ల బిల్లులు రావాల్సిఉందని వాటిని వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. వాస్తవానికి గత వీరు గత జనవరి నెలనుంచే రోజుకోరీతిలో నిరసన తెలుపుతూ వస్తున్నారు. జోనల్ కార్యాలయాల వద్ద ధర్నాలు, వినతిపత్రాలు చేపట్టంతోపాటు ఇందిపార్క్‌వద్ద నిరసన చేపట్టారు. ఈలోగా లోక్‌సభ ఎన్నికల కోడ్ రావడంతో అప్పటికే మొదలు పెట్టిన పనులను చేసుకుంటూ వచ్చారు. ఆతర్వాత ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు పోరుబాటు పట్టారు. అలాగే జిహెచ్‌ఎంసిలో కొత్తగా ఏపనులకైనా టెండర్లు ప్రకటిస్తే వేసేవారు కరువయ్యారు. ఇప్పటికే చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో పిలిచిన టెండర్లకే మళ్ళీ మళ్ళీ పిలవాల్సి వస్తుంది.

**ఇంకా పూర్తికానీ పూడికతీత పనులు ...**

వర్షాకాలంలో వరదనీరు సాఫీగా వెళ్లేందుకు నాలాల్లో పూడికతీత పనులు చేపడతారు. ఇందులో భాగంగా ఈఏడాది 45కోట్లతో రూ.884.15కిలోమీటర్ల మేర సుమారు ఐదులక్షల క్యూబిక్ మీటర్ల పూడిక తీతను తీసేందుకు కాంట్రాక్టర్లు పనిచేనులు చేస్తున్నారు. అయితే ఈపనులు ఈనెలాఖరులోగా పూర్తికావాల్సిన ఉన్నా ఇంకా చాలావరకు పూర్తి కాలేదు. ఈనేపథ్యంలో కాంట్రాక్టర్లు బంద్ ప్రకటించడంతో భారీ వర్షాలు వస్తే ప్రజలకు వరద ముందపు సమస్యలు తప్పేలా లేవని పలువురు తెలుపుతున్నారు.

# వర్షాకాలంలో జాగ్రత్తలపై సమావేశమైన పలు శాఖల అధికారులు




సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు

**చార్మినార్,మే 18 ప్రభాతవార్త :** పరస్పర సమన్వయ సహకారంతో అన్ని విభాగాల అధికారులు ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సమస్యలు పరిష్కారానికి అన్ని విధాల కృషి చేయాలని నగర ట్రాఫిక్ డిసిపి మూడు ఆర్.వెంకటేశ్వర్లు,జిహెచ్‌ఎంసి చార్మినార్ జోన్ జాయింట్ కమిషనర్ ఏ.శైలజలు అధికారులను ఆదేశించారు. చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టి.వెంకన్న ఆదేశాలు మేరకు శనివారం నర్కిపూల్‌బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో ట్రాఫిక్,పోలీస్‌శాఖ, ఇంజనీరింగ్,విద్యుత్,జలమండలి,వెటర్నరీ,ఆరోగ్యం,పారిశుధ్యం,టౌన్ ప్లానింగ్,ఎలక్ట్రికల్,వీధి దీపాలు,ఆర్‌టిసి విభాగాలకు చెందిన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.సమావేశంలో అన్ని శాఖలకు చెందిన అధికారులు పాతబస్తీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి వివరించారు.ముఖ్యంగా వర్షం కురిసే సమయంలో వరద నీటి వల్ల కలిగే ఇబ్బందులు గురించి అధికారులు జాయింట్ కమిషనర్ దృష్టికి తీసుకు వచ్చారు.వర్షాకాలంలో వరద నీటి సమస్యలు రాకుండ తీసుకోవలిసిన చర్యలను వివరించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పాతబస్తీలోని పలు ప్రాంతాలలో కొనసాగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులను సకాల ంలో పూర్తి చేయాలని తెలిపారు. ట్రాఫిక్ సమ్యలు తలెత్తకుండ ఆయా ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో పరిశీలించి వరద నీరు రహదారులలో నిలవ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు తెలియజేశారు.వర్షాకాలంలో సమస్యలు రాకుండ ముందుగానే రోడ్లపై ఉన్న చెట్ల కొమ్మలను తొలగించి నాలా డ్రైనేజీ పూడిక తీత పనులను వెంటనే పూర్తిస్థాయిలో చేపట్టాలని వారు తెలిపారు.ఈ సమావేశంలో చాంద్రాయణగుట్ట, సంతోష్‌నగర్, ఫలక్‌నుమా,రాజేంద్రనగర్ సర్కిళ్ల డిప్యూటీకమీషనర్లు సురేందర్, శివకుమార్,శ్రీనివాస్‌రెడ్డి,రవికుమార్,డిపూనయటీ కమీషనర్ (ఎస్‌డబ్ల్యుఎం) రాజేష్ కుమార్,ప్రాజెక్ట్ ఎస్ఈ దత్తు పంతు,ఎస్ఈ మహేశ్వర్‌రెడ్డి,టౌన్ ప్లానింగ్ జోనల్ సిటీ ప్లానర్ శ్యామ్ కుమార్,వెటర్నరీ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్,ట్రాఫిక్ ఏసీపిలు చంద్రశేఖర్,బాలాజీ,లక్ష్మణ్,టిఎస్‌పిడిసిఎల్ చార్మినార్ డిఈ లింగయ్యగౌడ్,జలమండలి జాఎం ఖాదర్ మొహియుద్దీన్,మలేరియా ఎస్ ఈ శ్రీనివాసులుతో పాటు పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## నగర శివార్లలో గంజాయి బ్యాచ్ హల్‌చల్

**సరూర్‌నగర్, మే 18 ప్రభాతవార్త:** ఫుట్‌బాల్ ఆడి నడుకుకుంటూ ఇంటికి వెళ్తున్న ఇద్దరు యువకులపై గంజాయి మత్తులో ఉన్న కొందరు యువకులు కత్తులతో దాడి చేసి గాయపరిచారు. ఈ సంఘటన నగర శివారు ప్రాంతంలోని బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. బాలాపూర్ గ్రామం సమీపంలోని రాయల్ కాలనీ వద్ద శుక్రవారం సాయంత్రం గంజాయి సేవించిన కొందరు యువకులు మత్తులో హల్‌చల్ చేస్తున్నారు. అదే సమయంలో ఆ రోడ్డు గుండా షఫీ, మగ్బూల్ అనే యువకులు ఫుట్‌బాల్ ఆడి ఇంటికి తిరిగివెళ్తున్నారు. అయితే వారిని గమనించి గంజాయి మత్తులో ఉన్న యువకులు వారిని వేధించడంతో వివాదం చెలరేగింది. ఈ నేపథ్యంలో వారిని కత్తులతో గాయపరిచి పరారయ్యారు. దీంతో గాయాల పాలైన యువకులను గమనించిన స్థానికులు కొందరు సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స జరిపించారు. గంజాయి బ్యాచ్ దాడి విషయాన్ని తెలుసుకున్న బాలాపూర్ పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకొని విచారణ జరిపారు. అయితే తరచుగా కొందరు యువకులు ఈ ప్రాంతానికి వచ్చి గంజాయి సేవించి గొడవలకు దిగుతుంటారని సా ్థనికులు పోలీసుల దృష్టికి తెచ్చారు. ఈ మేరకు పోలీసులు కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# నార్సింగి మున్సిపాలిటీలో నెగ్గిన అవిశ్వాసం

**-మున్సిపల్ చైర్మన్‌గా నాగపూర్ణ శ్రీనివాస్..!**

**-వైస్ చైర్మన్ రేసులో త్రీవ పోటీ**

**-రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం**

**- బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్**



**హైదరాబాద్ మే18, ప్రభాతవార్త :**

రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని నార్సింగి మున్సిపాలిటీలో ఉత్కంఠకు తెరపడింది.ఇంత కాలం మున్సిపల్ చైర్మన్‌గా పని చేసిన రేఖా యాదగిరిపై ప్రవేశపెట్టిన అవిశ్వాసం నెగ్గింది.చైర్మన్ రేఖా యాదగిరికి వ్యతిరేకంగా 10 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు ,ఇద్దరు బిజెపి కౌన్సిలర్లు,ఒకరు బీఆర్ఎస్, ఇండిపెండెంట్ కౌన్సిలర్ మొత్తం 14 మంది కౌన్సిలర్లు అవిశ్వాసానికి మద్దతుగా చేతులు లేపారు.ఓడిపోతామని తెలిసి అవిశ్వాస తీర్మానానికి చైర్మన్ రేఖా యాదగిరి వర్గం దుమ్మా కొట్టింది.ఇక వైస్ చైర్మన్ సైతం తన పదవిని కాపాడుకోవడానికి చేసిన ప్రయత్నాలు అన్ని వృధా అయ్యాయి.గోవా కేంద్రంగా సాగిన క్యాంప్ రాజకీయ ఫలించింది.బీఆర్ఎస్ పార్టీ చెందిన చైర్మన్,వైస్ చైర్మన్‌లను అవిశ్వాస తీర్మానంతో గద్దె దించి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్‌ను చైర్మన్‌గా ఎన్నుకోనున్నట్లు సమాచారం.ఈ మేరకు రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డిని చైర్మన్ ఎన్నిక ఎప్పుడు ఉంటుందని ప్రశ్నించగా ప్రస్తుత సమావేశం వివరాలను కలెక్టర్‌కు వివరిస్తామని,కలెక్టర్ నిర్ణయం మేరకు చైర్మన్, వైస్ చైర్మన్‌లను ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు.అనంతరం రాష్ట్ర పాడి పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ... రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రతి చోట కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యమని .24న బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పదవిని కూడా కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని జోష్యం చెప్పారు.అదేవిధంగా శంషాబాద్ మున్సిపలని కూండా కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అందేవిధంగా కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని తెలిపారు.

**వైస్ చైర్మన్ రేసులో నలుగురు పోటీ?**

నార్సింగి మున్సిపాలిటీలో చైర్మన్,వైస్ చైర్మన్లపై అవిశ్వాస తీర్మానంలో చైర్మన్ రేఖా యాదగిరి,వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్‌లు పదవీచ్చుతులయ్యారు.చైర్మన్ పదవికి మైలారం నాగపూర్ణను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయించగా ,వైస్ చైర్మన్లుగా విజయ్ బాబు,లక్ష్మీ ప్రవళిక కిరణ్,శివారెడ్డి,అమరేందర్ రెడ్డి పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తుంది.మరి వైస్ చైర్మన్‌గా ఎవరిని అధిష్టానం నిర్ణయిస్తుందో వేచి చూడాల్సిందే.

# చినుకుపడితే...పవర్ కట్..!

**-చెట్ల కొమ్మలు తగిలి ట్రిప్పవుతున్న ఫీడర్లు**

**-గంటలకొద్దీ అంతరాయాలపై స్థానికుల ఆగ్రహం**

**హైదరాబాద్, మే 18,ప్రభాతార్త:**

చిరుజల్లులకే విద్యుత్‌సరఫరాలో తీవ్ర అంతరాయాలు ఏర్పడుతున్నాయి. వార్షాకాలానికి ముందే విద్యుత్‌శాఖ ఏర్పాటు పూర్తిచేయాల్సి మానుసూన్ పనులు నేటికి పూర్తికాకపోవడంతో విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు నెలకొంటున్నాయి. రానున్న రోజుల్లో నగరంలో భారీ వర్షాలు కురిసే అవకాశమున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో మరిన్ని అంతరాయాలు తలెత్తే అవకాశాలు కనిపిస్తున్నాయి. విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు తగిలి తరుచూ ఫీడర్లు ట్రిప్పువుతున్నా సిబ్బంది పట్టించుకోవడం లేదు. ట్రాన్స్‌ఫార్మర్లలో సాంకేతిక సమస్యలు తలెత్తినా,ఫీడర్లు ట్రిప్పయినా క్షేత్ర స్థాయి సిబ్బంది స్పందించకపోవడంతో గంటల కొద్దీ విద్యుత్‌సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయి. గాలిలేకలేకపోయినా విద్యుత్‌సరఫరా నిలిచిపోతుందంటూ పలుప్రాంతాల్లో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నాలుగు రోజుల క్రితం నగరంలో కురిసిన వర్షానికి 30 పైగా ఫీడర్లు ట్రిప్పయితే వాటిలో సగం ఫీడర్లు 2-3గంటల తరువాత అందుబాటులోకి వచ్చాయి. దీంతో స్థానికులు రాత్రం టతా చీకట్లో గడపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

**ప్రమాదకరంగా విద్యుత్ స్థంభాలు..**

నగరంలో వందలసంఖ్యలో విద్యుత్‌స్థబాలు ప్రమాదకరంగా మారుతన్న వాటిని మార్చడంలో విద్యుత్‌శాఖ మీనామేషాలు లెక్కిస్తుంది. గాలివానలకు విద్యుత్ స్థంబాలు ఒరిగిపోతున్నా వాటిని పట్టించుకోవడం లేదు. ఫలితంగా విద్యుత్ తీగలు తెగిపోయి ఎలాంటి ప్రమాదాలు జరుగుతాయోనంటూ స్థానికులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. చార్మినార్, చాదర్‌ఘాట్,అప్జల్‌గంజ్, బేగంబజార్, ఎర్రగడ్డ, సనత్‌నగర్, కూకట్‌పల్లి,జగద్గిరిగుట్ట, బోయిన్‌పల్లి, రాజేంద్రనగర్ ప్రాంతాల్లో విద్యుత్ స్థంబాలు ప్రమాద ఘటికలు మోగిస్తున్నాయి. విద్యుత్ తీగలు మార్చాలని పలుప్రాంతాల్లో స్థానికులు డిమాండ్ చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. శ్రీనగర్, జూబ్లీహిల్స్, మియాపూర్, చందానగర్, కేపీహెచ్‌బికాలనీ, వసంత్‌నగర్‌తోపాటు పలు ప్రాంతాల్లో చెట్లకొమ్మలకు విద్యుత్ తీగలు తగులుతున్నా అధికారులు చూసీ చూడనట్లుగా వదిలేస్తున్నారు. దీంతో రానున్న రోజుల్లో ప్రమాదాలు జరిగే అవాకాశాలున్నాయని విద్యుత్‌రంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**ఇష్టానుసారంగా మరమత్తులు..**

ఏప్రాంతంలోనూ విద్యుత్ మరమత్తులు చేయాలన్నా ఆయాప్రాంతాల ప్రజలకు ముందుగా సమాచారం అందించాలి. అయితే నగరంలో అలాంటి పరిస్థితులు ఎక్కడా కనిపించడం లేదు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విద్యుత్ మరమత్తులు పేరిట గంటల కొద్దీ పవర్‌కట్ చేస్తున్నారు. రాజేంద్రనగర్,సైబర్‌సిటీ, సికింద్రాబాద్, హైదరాబాద్ సౌత్, సెంట్రల్,మేడ్చల్ సర్కిళ్ల పరిధిలో చిరుజల్లులు కురిసినా విద్యుత్‌సరఫరాలో అంతరాయం తలెత్తడంతో స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రాత్రి సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోతే టోల్ ఫ్రీనెంబర్ 1912కు ఫోన్‌చేసినా ఎంగేజ్ వస్తోందని స్థానిక కార్యాలయాల్లో సిబ్బంది ఫోన్లు పక్కనపెట్టేస్తునా ్నరని ఆయా ప్రాంతాల్లోని ప్రజలు విమర్శిస్తున్నారు. వర్షం పడిన ప్రతిసారి మూడునాలుగువేల ఫిర్యాదులు అందుతున్నాయి.ఎఫ్ఓసి సిబ్బంది రాత్రిళ్లు పోన్లు స్విచ్ఛాఫ్ చేస్తుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.



పార్థీవదేహానికి నివాలుర్పిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

## గుండెపోటుతో కసిరెడ్డి నరసింహారెడ్డి మృతి

**తలకొండపల్లి,మే 17, ప్రభాతవార్త** తలకొండపల్లి మండలం మెదక్ పల్లి గ్రామానికి చెందిన కసిరెడ్డి నరసింహారెడ్డి (64) శుక్రవారం రాత్రి అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి వైస్ ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి వెల్దండ భూపతిరెడ్డి కసిరెడ్డి విజేందర్‌రెడ్డి నరేష్‌గౌడ్ రేణురెడ్డి పోతుగంటి గణేష్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పొంగిపోర్లుతున్న డ్రైనేజీలు.. పట్టించుకోని అధికారులు



రోడ్డుపై డ్రైనేజీ నీరు

**కొత్తూర్, మే 18, ప్రభాతవార్త :** కొత్తూర్ పురపాలక కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల మధ్య ఉన్న రోడ్డు పక్కన గల డ్రైనేజి మధ్యాహ్నం కురిసిన చినుకు వర్షానికే పొంగిపోర్లుతూ రోడ్డుపై పారుతుంది. ఈ సమస్య గత కొన్ని నెలలుగా ఉన్న ఎవరు పట్టించుకోవడం లేదు. అనునిత్యం ఈ రెండు కార్యాలయాలకు తమతమ పనుల నిమిత్తం వందల సంఖ్యలో ప్రజలు కాలినడకతో పాటు తమతమ వాహనాలపై వచ్చిపోతూ ఉంటారు. దీంతో ఆ ప్రజలంతా ఈ సమస్య వల్ల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కాబట్టి అధికారులు సత్వరమే స్పందించి తగు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎఫ్‌టీఎల్ భూమిలో అక్రమ నిర్మాణాలు తొలగించాలి



ఎఫ్‌టీఎల్‌లో నిర్మించిన వాటర్ షెడ్

**కొత్తూర్, మే 18, ప్రభాతవార్త :** కొత్తూర్ గ్రామ శివారులోని సర్వే నెం.64లో గల చెరువు యొక్క ఎఫ్‌టీఎల్ భూమిలో షెడ్డు నిర్మానం చేపట్టి అందులో వాటర్ ఫిల్టర్‌ను అక్రమంగా ఏర్పాటు చేశారని, ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన ఫిల్టర్‌ని తొలగించాలని కొత్తూర్ తండా వసూలు పురపాలక కమిషనర్‌కు ఫిర్యాదును అందజేశారు. దీంతో పాటు సర్వే నెం.83లో చెరువు శిఖం భూమి కబ్జాకు గురైందని కాబట్టి అధికారులు వెంటనే విచారణ జరిపి కబ్జాను తొలగించాలని కొత్తూర్ తండా గ్రామ వసూలు కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. సర్వే నెం.66లో గల ప్రభుత్వ భూమిలో అక్రమ షెడ్ల నిర్మాణాలను తొలగించడంతో పాటు తండావాసుల ఇండ్ల నుంచి వెలువడే డ్రైనేజ్ నీరు అదే ప్రాంతంలో నిల్వ ఉంటూ దుర్వాసనతో పాటు వివిధ రకాల ఇబ్బందులకు కారణమవుతుంది. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ విజ్ఞాప్తి చేశారు. ఈఫిర్యాదు చేసిన వారిలో పత్లావత్ రెడ్యానాయక్, రాజునాయక్, దేవులా నాయక్, బాలునాయక్,రమేష్‌నాయక్, సోమ్లానాయక్, రవినాయక్, సురేందర్‌నాయక్, గోపాల్ నాయక్, బాబునాయక్, రవీందర్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## ఆలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

**బిజెపి యువమోర్చా అధికార ప్రతినిధి కూతురు మహేందర్**



బీరప్ప గుడి నిర్మాణానికి విరాళం అందజేస్తున్న బీజేపీ నాయకులు

**షాబాద్, మే 18, ప్రభాతవార్త :** ఆలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని బీజేపీ యువమోర్చా అధికార ప్రతినిధి కూతురు మహేందర్ తెలిపారు. శనివారం షాబాద్ మండల పరిధిలోని అంతిరెడ్డిగూడ గ్రామంలో నిర్మిస్తున్న బీరప్ప గుడి నిర్మాణానికి బీజేపీ తరపున రూ.20వేలు విరాళం అందజేయడం జరిగింది. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించి గుడి నిర్మాణానికి కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు శివ, రాజు, సాయి, అరుణ్,సురేష్, రమేష్, శ్రీనివాస్, నవీన్, వివేక్ పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ పంట సాగుతో అధిక లాభాలు

**జిల్లా ఎరియా మేనేజర్ ప్రమోద్‌కుమార్**

కొందుర్గు, మే 18, (ప్రభాతవార్త) : ఆయిల్ ఫామ్ పంట సాగుబడి చేస్తే అధిక దిగుబడితో పాటు మంచి లాబాలు పొందవచ్చునని జిల్లా ఎరియా మేనేజర్ ప్రమోద్‌కుమార్ రైతులకు వివరించారు. శనివారం మం డల పరిధిలోని తంగళ్లపల్లిలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ఆయిల్‌ఫామ్ పంట సాగుపై రైతులకు అవగాహన మరియు శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఫామాయిల్ పంట తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చునని అన్నారు. ఇతర పంటలతో పోలిస్తే నికర లాభాలు అందించే ఏకైక పంట ఫామాయిల్ పంట అని రైతులందరూ ఈ పంట సాగు వైపు ఆలోచించాలని కోరారు. ఫీల్డ్ ఆఫీసర్ మల్లారెడ్డి, తంగళ్లపల్లి క్లస్టర్ ఏఈఓ అనూష, మాజీ సర్పంచి బాల్‌రాజు, రైతులు ఎదిర రామకృష్ణ, లంకాల రామకృష్ణారెడ్డి, లింగారెడ్డి, వెంకటేష్‌గౌడ్, నర్సింలుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏరియా మేనేజర్



ఆయిల్‌పామ్ పంటల సాగుపైన అవగాహన కల్పిస్తున్న అధికారులు

## ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు లాభదాయకం

**సమావేశంలో జెడ్పిటిసి, ఎంపిపిల వెల్లడి**

**కందుకూరు, మే 18, ప్రభాతవార్త:** ఆయిల్ పామ్ పంటలపట్ల రైతులకు అవగాహన కల్పిస్తు పూర్తి స్థాయిలో రాయితీలు అందిచి ప్రోత్సహిస్తే మంచి పలి తాలు ఉంటాయని అదిషగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కందుకూరు జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, ఎంపిపి మంద జ్యోతిపాండులు అదికారులకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని కందుకూరు రైతువేదికలో ఉద్యాన్నశాఖ వారి అద్వర్యంలో అయిల్‌ఫామ్ సాగుపైన రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతు పాతకాలంనాటి పంటలను సాగుచేయడం ద్వారా రైతుల శ్రమ ఎక్కువ అదాయం తక్కువ అన్నచందంగా తయా రైందన్నారు. మారుతున్న కాలానికి అనుగునంగా నూతన సాగువిదానా లపైన రైతులకు అవగాహన కల్పించాలని నూతన వంగడాలు యాంత్రిక విదానాలపైన అవగాహన కల్పిస్తు ప్రోత్సహించాలన్నారు. రైతులు ఉపయోగించే అన్నిరకాల వస్తుపరికరాలపైన జిఎస్‌టిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అయిల్‌ఫామ్ పంటల సాగుకు ఇస్తున్న వస్తువులపైన రైతులనుండి జిఎస్‌టి వసూలు చేయడం వలన ప్రభుత్వం ఇస్తున్న రాయితీకి విలువ లేకుండా పోతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎడిహెచ్ సంజయ్ కుమార్ మాట్లాడుతు అయిల్‌ఫామ్ పంటల సాగురైతులకు మంచి అదాయాన్ని ఇస్తుందన్నారు. నీటివసతి ఉన్న రైతలు ఈ పంటలను సాగుచేయడం వలన ఎకరాకు 8 నుండి 12 టన్నుల దిగు బడి వస్తుందన్నారు. ఈ పంటలకు చీడపీడల బాద ఎక్కువగా ఉండదని ఈ పంటల సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహక రాయితీలు అందిస్తుందన్నారు. మొక్కలు నాటిన 4 సంవత్సరాల తరువాత పంట దిగుబడి వస్తుందన్నా రు. 30 సంవత్సరాల వరకు రాబడి ఉంటుందన్నారు. మొక్కలు నాటినప్పటినుండి పంట దిగుబడి ప్రారంబం అయ్యే వరకు అపోలంలో చెట్ల మద్యన అంతర్ పంటలను సాగుచేసుకునే అవకాశాలు ఉంటాయ న్నారు. దానివలన పొలం గుల్లబారి మొక్కలు ఏపుగా ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. రైతులలో ఈ పంటపైన అంగాహన పెంచడానికి మండ లానికి ఒక ఫీల్డ్ అధికారి నియామకం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిహెచ్ సంజయ్, ఎడిఎ సుజాత, ఎంహెచ్ఓ సౌమ్య, ఎఓ లావణ్య, ఎఇ ఓ రాజు, రాంమ్మోహన్‌రావు, ప్రభాకర్‌రెడ్డి, తో పాటు అయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ధాన్యం కోనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి



ధాన్యంను పరిశీలిస్తున్న అధికారి గోపాల్

**దోమ, మే 18 ప్రభాతవార్త.** రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే తూకం వేసిరైస్ మిల్లులకు పంపాలని వికారాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ అన్నారు.శనివారం నాడు దోమ మండల పరిధిలోని బొంపల్లి,గ్రామాలలోని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కోనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల దగ్గర ధాన్యంతో ఉన్న ట్రాక్టర్‌లనురోజుల కొద్ది నిలుపరాదని అన్నారు.దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతారని ధాన్యం కూడా తడిసి నల్ల బడుతుందని తెలిపారు.ఇందిరా క్రాంతి పథం ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్నందున్న సిబ్బంది వెంటనే చర్యలు తీసుకుని రైతులకు ధాన్యంకు సంబందించిన రైతులను బిల్లులువెంటనే అందించాలని తెలిపారు. దోమ మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్‌రావు,విస్తరణ అధికారి సాయితేజ రైతులు పాల్గొన్నారు.

## బాధితులకు సెల్‌ఫోన్‌ల అప్పగింత



బాధితులకు సెల్‌ఫోన్‌లను అప్పగిస్తున్న ఎస్సై

**కొడంగల్,మే 18ప్రభాతవార్త** చోరీకి గురైన సెల్‌ఫోన్‌లను సీఈఐఆర్ ద్వారా గుర్తించి బాధితులకు అప్పగించినట్లు ఎస్సై భరత్‌రెడ్డి తెలిపారు.వివరాల్లోకి వెళితే..కొడంగల్ మండల పరిధిలోని పర్సాపూర్ గ్రామానికి చెందిన జీడి మల్లేశం,బోయపల్లి తండాకు చెందిన బానోత్ గోవింద్,దౌల్తాబాద్ మండలంలోని ఈర్లపల్లి గ్రామానికి చెందిన ఎండీ.మౌలానాలు తమ సెల్ ఫోన్‌లు చోరికి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది.బాధితుల ఫిర్యాదు మేరకు సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను శనివారం అప్పగించడం జరిగిందని ఎస్సై భరత్‌రెడ్డి తెలిపారు.

## మురికితో ప్రజలకు ఇబ్బందులు..సమస్య తీర్చాలి

**ఘట్‌కేసర్, మే 18, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ద్వారకానగర్‌లో మురికి సమస్యను పరిష్కరి ంచకుంటే ఆందోళన కార్యక్రమం చేపడుతామని స్థానికులు స్పష్టం చేశారు. కరీంగూడరోడ్డు 18వ వార్డు ద్వారకానగర్‌లోని 50 ఇండ్ల డ్రైనేజీ వ్యవస్థ పైప్‌లైన్ మినర్వా స్కూల్ ప్రహారీగోడ పక్కన కలిపారని అక్కడి నుంచి ఔట్‌లెట్ లేక మురికినీరు రోడ్డు పక్కన చేరి దుర్గంధం వస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, కౌన్సిలర్ కుతాడి రవీందర్‌లు వచ్చి మురికినీటిని పరిశీలించారు. ఇక్కడ మురికి చేరి వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారని దుర్వాసన భరించలేకపోతున్నా మని దోమలు, ఈగలు వృద్ధి చెంది అంటురోగాలు వ్యాపించే ఆస్కారముందని, చిన్నపిల్లలు అస్వస్థకు గురవుతున్నారని వారు వాపోయారు. ఈసమస్యపై గత ఆరు నెలలుగా అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదని కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో సమస్య అధికమైందని ఏఈతో మాట్లాడి రెండు రోజుల్లో సమస్యకు పరిష్కార మార్గం చూపేలా చూస్తామని లేకుంటే ద్వారకానగర్‌కాలనీ ప్రజలతో పెద్దఎత్తున ధర్నా చేస్తామని తెలిపారు. మినర్వా స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, ద్వారకానగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.



మురికిని పరిశీలిస్తున్న మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్, కౌన్సిలర్ రవీందర్ తదితరులు

## ఆటో చోరీకి పాల్పడిన వ్యక్తికి రిమాండ్

**ఘట్‌కేసర్ రూరల్, మే 18, ప్రభాత వార్త:** ఆటో చోరీకి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ తరలించిన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. సంఘటన వివరాలు స్థానిక పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. పోచారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఘనాపూర్ గ్రామం ఇందిరానగర్ కాలనీలో నివాసం ఉండే గుండె భద్రయ్య ఈ నెల 12 వ తేది రాత్రి తన ఆటో ( టీఎస్ 13 యుఏ 9812)ను లాక్‌చేసి ఇంటి ముందు పార్కుచేసి నిద్రపోయాడు. అదే రోజు రాత్రి అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీ బ్లాక్ 30లో నివాసం ఉండే నల్లగొర్ల సాయి కుమార్ అలియాస్ సాయి ( 25 ) డూప్లికేట్ తాళం చెవితో ఆటో లాక్‌తీసి ఎత్తుకెళ్లిపోయాడు. బాధితుడు ఉదయం లేచి చూసే సరికి ఇంటిముందు పార్కు చేసి ఉన్న ఆటో కనిపించలేదు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. చోరీ చేసిన ఆటోను నగరంలో అమ్మేందుకు నిందితుడు సాయి యత్నించగా ఓరిజినల్ డ్యాకుమెంట్లు లేకపోవడంతో ఎవరు కొనలేదు. దీంతో ఆటోను యాదగిరిగుట్టలో అమ్మేందుకు ఆటోను తీసుకుని వెళ్లుచుండగా పోలీసులు యంనంపేట్ క్రాస్ రోడ్డు వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. చోరీకి పాల్పడిన నిందితుడు సాయి కుమార్‌పై కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోచారం ఐటీ కారిడార్ పోలీసులు తెలిపారు.

## వాసవీ మాత జయంతి వేడుకలు



వాసవీ మాతకు పూజలు నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు

**మేడ్చల్, మే 18, ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణంలో గడి మైసమ్మ తల్లి దేవాలయంలో శనివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీ మాత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య ఆడపడుచులు అమ్మవారికి అభిషేకం. సహస్ర పూర్వక అర్చన, సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని జరిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు కొమురవెల్లి బద్రి నారాయణ గుప్త, పట్టణ అధ్యక్షుడు రవి గుప్త, మహిళా అధ్యక్షురాలు నీలిమ, వాసవి క్లబ్ అధ్యక్షుడు రమేష్ కృష్ణమూర్తి గుప్త, సభ్యులు జీవన జ్యోతి, సునిత, భవాణి, శ్రీదేవి, జ్యోతి, స్వాతి, రాధిక, రాజేశ్వర్, శంకర్, ప్రకాష్, శ్రీనివాస్, శ్రీధర్, శివకుమార్, విజయ్, రాజు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాలు



వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు

**మేడ్చల్, మే 18, ప్రభాతవార్త :** మేడ్చల్‌లో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాలు శనివారం అంగరంగవైభవంగా జరిగాయి. పట్టణంలోని స్వామి వారి ఆలయంలో వేద పండితులచే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హోమం, పల్లకి సేవ, ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షుడు విష్ణుచారీ, సభ్యులు వెంకటేశం చారీ, సురేష్ చారీ, రవిశంకర్, శేఖర్, వీరాచారీ, మల్లేశ్వరీ, విశ్వం, భాస్కర్, మల్లేష్, శ్రీను, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పూడూర్‌లో పోచమ్మ, మైసమ్మ తల్లి వార్షిక వేడుకలు

**మేడ్చల్, మే 18, ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామంలో శివ్వంపేట శ్రీ పోచమ్మ, మైసమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా అమ్మవార్లను ప్రత్యేక అలంకరించగా భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు కృష్ణ, రామలింగం, శేఖర్‌రెడ్డి, నర్సింహ్మా, జనార్ధన్‌రెడ్డి, సురేష్ గౌడ్, తిరుపతి, దేవేందర్, ప్రబాకర్, మల్లికార్జున్, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

**సుజాత పాఠశాల యాజమాన్యంపై**

## చర్యలు తీసుకోవాలి

**పాఠశాల గేటు ముందు మృతుడి కటుంబసభ్యుల ఆందోళన**

**చెదరగొట్టిన పోలీసులు.. ఆందోళనకు స్థానికుల మద్దతు**

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలి**




సుజాత పబ్లిక్ స్కూల్ గేటు ముందు నిరసన చేస్తున్న కుటుంబసభ్యులు, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు

**మొయినాబాద్, మే 18, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలంలోని నాగిరెడ్డి గూడ గ్రామ రెవెన్యూలో ఉన్నటువంటి సుజాత పబ్లిక్ స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యంతో ఓ పసివాడి ప్రాణం తీశారని వారి నిర్లక్ష్యానికి తగిన శిక్ష పడాలని బాలుడి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున బీజాపూర్ రహదారిపై సుజాత పబ్లిక్ స్కూల్ గేటుముందు ధర్నా నిర్వహించారు. మే నెల 9వ తేదీన గురువారం రోజు సుజాత పబ్లిక్ స్కూల్లో సమ్మర్ క్యాంపు పేరుతో కాసుల కోసం ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహించినటువంటి సమ్మర్ క్యాంపులో మండలంలోని సురంగల్ గ్రామానికి చెందిన గాండ్ల విక్రమ్ కొడుకు శౌర్య (50 సంపులో పడి మృతి చెందిన సంఘటన రా ష్ట్రవ్యాప్తంగా సంచలనాన్ని సృష్టించింది. ఈ ఘటన 9వ తారీకున జరిగితే సుజాత పబ్లిక్ స్కూల్ యాజమాన్యపై గాని ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని పసివాడి ప్రాణానికి ఈ సమాజం ఏం న్యాయం చేస్తుందని చట్టాలు ఏం చేస్తున్నాయని కుటుంబీకులు శనివారం రోజు పాఠశాల గేటు ముందు నిరసన తెలియజేశారు. ఈ విషయమై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆరా తీసి చట్టపరంగా పాఠశాలపై చర్యలు తీసుకుని కటుంబసభ్యులు తగిన న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. సుజాత పబ్లిక్ స్కూల్‌పై చర్యలు తీసుకోకపోతే చూస్తూ ఊరుకోమని స్థాని కులు సైతం కుటుంబానికి మద్దతు తెలిపారు. ఈ నిరసనకు విద్యార్థి సంఘాల నాయకులు సైతం మద్దతు తెలిపారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా కోర్టు జడ్జి డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

## చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా న్యాయమూర్తి డాక్టర్ ఎస్ శ్రీనివాస్‌రెడ్డి**

**వికారాబాద్ రూరల్, మే 18,(ప్రభాతవార్త):** చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వికారాబాద్ జిల్లా కోర్టు జడ్జి మరియు జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఎస్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్ మండల పరిధిలోని అత్తెల్లిగ్రామంలో అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సహకారంతో ఏర్పాటు చేసిన న్యాయ అవగాహణ సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చట్టాల గురించి అవగాహన లేకుంటే ఏమి తెలియదన్నారు. చట్టాల గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని సూచించారు. అవగాహన ఉండటం వల్ల వారివారి హక్కుల కోసం హక్కుల సాధన కోసం కృషి చేయాలన్నారు. బడీడు పిల్లలను బడిలో ఉంచాలని బాల్యంలో అందరూ చదువుకోవాలన్నారు. బాల్యంలో బాల్యవివాహాలు చేయడం నేరమని వివాహ వయస్సు వచ్చాక పెళ్లిలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంకిత సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్ ఎస్సై సత్య నారాయణ లీగల్‌సెల్ న్యాయవాదులు వెంకటేష్ రాము సంచాయతీ కార్యదర్శి క్రిష్టరెడ్డి డిఎల్ ఎస్‌ఏ సూపరింటెండెంట్ హమీద్ సంస్థ సలహాదారుడు టి వెంకటయ్య కో ఆర్డినేటర్ సంజీవ్ ఫీల్డ్ అసిస్టెంట్ రత్నం బ్రాంచ్‌పోస్టు మాస్టర్ ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

**కేశంపేట, మే 18,(ప్రభాతవార్త):** కేశంపేట మండల పరిధిలోని పోమల్‌పల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు అనారోగ్యంతో బాధపడుతూ బావండ్ల జంగయ్య మరియు నీదూరం భారతమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కేశంపేట జడ్పిటీసీ విశాలశ్రవణ్‌రెడ్డి తమవంతు సహాయంగా మృతుల కుటుంబాలకు 5000 వేల రూపాయలు, మరియు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు 5000 వేలరూపాయలను మృతుల కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణయ్య యాదవ్, మాజీ డిప్యూటీ సర్పంచ్ అనుమగండ్ల రమేష్ రామ్‌రెడ్డి చంద్రారెడ్డి ముత్యాల్‌రెడ్డి కర్ణకోట శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా కేశవరం శ్రీబాలాజీ కల్యాణోత్సవం

**భారీ సంఖ్యలో పాల్గొన్న భక్త జనం**



కేశవరం శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, అన్నదాత నక్క ప్రభాకర్‌గౌడ్

**శామీర్‌పేట, మే 18, ప్రభాతవార్త** కేశవరం శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం ఘనంగ కన్నుల పండుగగా జరిగింది. భారీ సంఖ్యలో భక్తజనం విచ్చేసి శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. శనివారం మూడుచింతలపల్లి మండలంలోని కేశవరం శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనాయి. ఆలయం కొండపై ఉండి బ్రహ్మోత్సవాల సందర్భంగ అలంకరణలతో భక్తులను ఆకట్టుకుంది. శనివారం ఉదయం 11గంటలకు ఆలయ ప్రాంగణంలో శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం ఘనంగ జరిగింది. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకుని శ్రీస్వామి వారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. దేవస్థానం ఆలయ పాలకమండలి పదవీ కాలం ముగింపు కావటంతో గ్రామ పెద్దలు ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసుకుని,




కల్యాణోత్సవంలో జడ్పీటిసి,డిసిసి అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి,పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూరవజ్రేశ్‌యాదవ్

కేశవరం గ్రామ పెద్దలు, ప్రజల, దాతల చేయూతతో బ్రహ్మోత్సవాలు, కల్యాణోత్సవం నిర్వహించటం జరుగుతుందన్నారు. ఎంపి ఎన్నికల కోడ్ ఉండటంతో దేవస్థానం ఆలయ అధికారులు కమిటీ కూడ లేకపోవటంతో నామమాత్రంగ పాల్గొన్నారు. శనివారం జరిగిన శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం పూజా కార్యక్రమంలో పలువురు దంపతులు కూర్చున్నారు. ఆలయ పూజారి ఉపేందర్‌రావు ఆధ్వర్యంలో పలువురు వేద పండితులు పాల్గొని శ్రీస్వామి వారి కల్యాణోత్సవంను పూజలు ఘనంగ నిర్వహించారు. ఆలయంలో జరిగిన శ్రీస్వామి వారి కల్యాణోత్సవ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మండల జడ్పీటిసి సభ్యులు, డిసిసి అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, అన్నదాత నక్క ప్రభాకర్‌గౌడ్, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి.మహేందర్‌రెడ్డి, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, వైస్‌ఎంపిపి ఎం. శ్రీనివాస్‌రెడ్డి, కేశవరం గ్రామ ఎంపిటిసి సభ్యులు జి.హన్మంతరెడ్డి,మాజీ సర్పంచులు బి.నర్సింలుయాదవ్, కె.రాజయ్య, మాజీ ఉపసర్పంచు కె.విశ్వేశ్, ఆలయ మాజీ చైర్మన్లు మైసయ్యయాదవ్, రాంరెడ్డి, జి.హన్మంతరెడ్డి, చిత్తారి, మరికొందరు, మండల నాయకులు టి.రాములుగౌడ్, కె.భూమేశ్‌గౌడ్, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల, గుండ్లపోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, బి.నర్సింలుయాదవ్, ఎస్.శ్రీనివాస్‌యాదవ్, మండల నాయకులు డి.వెంకటేశ, వంగ లక్ష్మారెడ్డి, పి.బాల నర్సింహ్మా, వై.బిక్షపతి, జె.నర్సింలు, పలు గ్రామాల నాయకులు, భక్తులు పాల్గొన్నారు. అయితే శామీర్‌పేట ఉమ్మడి మండల మాజీ జడ్పీటిసి సభ్యులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి పాల్గొన్నారు. కేశవరం శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు కల్యాణోత్సవంను పురస్కరించుకుని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనటంతో ఆలయ ప్రాంగణం అంత కూడ భక్తులతో కిటకిటలాడింది. బ్రహ్మోత్సవాలలో భాగంగ నిత్యం ప్రత్యేక పూజలు జరుగనున్నాయి. ఈ నెల 22న తెల్లవారు జామున శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి రథోత్సవం ఊరేగింపు కార్యక్రమం జరుగనుంది.

## బీసీల సంక్షేమంపై సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధిలేదు

**బిజెపి మండల ఉపాధ్యక్షులు కృష్ణగౌడ్**

**చేవెళ్ల, మే 18 ప్రభాతవార్త :** బీసీల సంక్షేమంపై సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే రిజర్వేషన్లు పెంచిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిజెపి మండల ఉపాధ్యక్షులు కృష్ణగౌడ్ అన్నారు. శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ...కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లను 22 నుంచి 42 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. బీసీల రిజర్వేషన్లను 50 శాతానికి పెంచుతామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. బీసీ రిజర్వేషన్ల హామీని పెడచెవిన పెడితే బిజెపి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. బిజెవైఎం ఉపాధ్యక్షులు కృష్ణమోహన్,నాయకులు మాణిక్యంగౌడ్, మహేందర్ తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి మండల ఉపాధ్యక్షులు కృష్ణగౌడ్

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి



పెద్దమ్మతల్లి ఆలయంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి తదితరులు

**గజ్వేల్, మే 18 (ప్రభాతవార్త):**
గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో జరుగుతున్న శ్రీ పెద్దమ్మతల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎఫ్డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డితో పాటు పలువురిని శాలువాలతో సన్మానించారు. వార్షికోత్సవ వేడుకలకు హాజరయ్యే భక్తులకు గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం యాదవరెడ్డి, ప్రతాప్‌రెడ్డిలు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో వ్యవసాయ రంగంలో గణనీయంగా మార్పులు వచ్చాయని అన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేయడానికి గత ప్రభుత్వం తీసుకున్న చర్యలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో నాచారం ఆలయ మాజీ చైర్మన్ యాదగిరి, పిఏసిఎస్ డైరెక్టర్ చాడ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి ఆనందం, బిఆర్ఎస్ నాయకులు రమేష్‌గౌడ్, అహ్మద్, ఆగయ్య, ముత్యంగౌడ్, సత్యగౌడ్, బుచ్చిరెడ్డి, కొండల్‌రెడ్డి, రామగౌడ్, ముదిరాజ్ సంఘం నాయకులు కె.ఎల్లయ్య, రాజు, రమేష్, నరేష్, కనకయ్య, సింహం, రాంచంద్రం, సత్యం, నర్సింలు, బాలయ్య, పోచయ్య, బిక్షపతి, శేఖర్, వెంకట్, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

### సబ్సిడీ జీలుగ విత్తనాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి




జీలుగ విత్తనాలు అందజేస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, మే 18, ప్రభాతవార్త :**
కొమురవెల్లి అగ్రోస్ రైతు సేవా కేంద్రంలో పచ్చిరొట్టె ఎరువు విత్తనాలు(జీలుగా) 60 శాతం సబ్సీడిపై అందజేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి నరేష్ తెలిపారు. విత్తనాలు అవసరం ఉన్న రైతులు తమ పట్టాదార్ పాసుబుక్, అధార్ కార్డు జిరాక్స్‌తో సంబంధిత వ్యవసాయవిస్తరణ అధికారిని సంప్రదించాలన్నారు. జీలుగా విత్తనాలను పొలంలో చల్లుకొని 45 రోజుల తర్వాత సగం పూత దశలో పొలంలో కలియదున్నాలన్నారు. దీంతో భూమిలో ఉన్న చౌడు గుణం తగ్గడంతో పాటు సేంద్రీయ కర్బన శాతం పెరిగి భూమి సారం పెరుగుతుందన్నారు. ఒక ఎకరానికి 12 కిలోలు అవసం ఉంటాయన్నారు. సబ్సీడిపై 30 కిలలో బ్యాగ్ రూ.1116 అందజేయడం జరుగుతుందన్నారు.

### నిరుపేద కుటుంబానికి చెలిమి ఫౌండేషన్ చేయూత

**గజ్వేల్, మే 18 (ప్రభాతవార్త):** కుకునూర్‌పల్లి మండలం కోనాయిపల్లి గ్రామానికి చెందిన మిట్టపల్లి వెంకటేష్, లావణ్యలు గజ్వేల్‌లోని బిడి కాలనీలో నివాసం ఉంటూ వంట సామాగ్రి అమ్ముతూ జీవనం సాగిస్తుండగా ఆర్థిక ఇబ్బందులతో వెంకటేష్ ఇటీవల ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న చెలిమి ఫౌండేషన్ ప్రతినిధులు శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.3500 విలువైన నిత్యావసర సరుకులు, రూ.11,500 నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న లావణ్యకు సనశ్రీ, సహస్ర, అరుణ్‌లు ముగ్గురు పిల్లలు ఉన్నారని, ఎవరైనా దాతలు ఉంటే వీరిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెలిమి ఫౌండేషన్ అధ్యక్షుడు గుర్రం తులసీదాస్, కోశాధికారి దొంతుల ఆనంద్, సభ్యులు గుంటుకు శ్రీనివాస్, పిట్ల ఆంజనేయులు, టెంట్ నర్సింలు, నాగపురి రమేష్, పెద్దూరి శ్రీనివాస్, యాట ఆంజనేయులు, ఇబ్రహీం, గంగిశెట్టి రమేష్, జాల మల్లేశం, జాలిగామ శ్రీధర్, గుర్రం శ్రీకాంత్‌చౌదరి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### బోరంచ పోచమ్మను దర్శించుకున్న అధికారులు



బోరంచ నల్లపోచమ్మను దర్శించుకుంటున్న అధికారులు

**మనూర్, మే 18, ప్రభాతవార్త:** మండలంలోని బోరంచ గ్రామంలో కొలువుండి భక్తులచే నిత్యపూజలందుకుంటున్న బోరంచ నల్ల పోచమ్మ ఆలయాన్ని శనివారం అటవీ శాఖ డిఎస్పి పండరినాథ్ రావు దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న పండరి నాథ్‌ను ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా ఆలయంలో అధికారి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. డిఎస్పికి ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు సిద్దుస్వామి, శ్రీకాంత్ స్వామ, నాగయ్యస్వామి, శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### రేపటి నుంచి ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవాలు

**-అందంగా ముస్తాబైన ఆలయం**

**చౌటకూరు, మే 18, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరులో న్యాయం చెరువు సమీపంలో వెలిసిన ఎల్లమ్మ తల్లి ఆలయం ప్రథమ వార్షికోత్సవాన్ని ఈ నెల 20, 21వ తారీఖులలో ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటి బాధ్యులు తగు ఏర్పాట్లు పూర్తి చేశారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఆలయ వార్షికోత్సవాలను నిర్వహించనున్నట్లు గౌడ సంఘం అధ్యక్షులు సుధాకర్‌గౌడ్ తెలిపారు. వార్షికోత్సవ ఉత్సవాలను తిలకించేందుకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకోనున్నారని, భక్తుల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు సుధాకర్‌గౌడ్ తెలిపారు.

### జోరుగా బెల్ట్ షాప్ దందా...ఊపందుకున్న అమ్మకాలు

**-బాటిల్‌పై అధికంగా డబ్బులు వసూలు**

**పుల్కల్, మే 18, ప్రభాతవార్త:** మండలంలో రోజు రోజుకు బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకువస్తున్నాయి. ఇష్టా రీతిగా మద్యం విక్రయాలు చేపడుతున్నా అధికారులు తమకేం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినవస్తున్నాయి. మండలంలోని ముద్దాని పుల్కల్ గుడ్ మార్నింగ్ తండాకు, పెద్దరెడ్డిపేట్, పోచారంతో పాటు తదితర గ్రామాల్లో బెల్ట్ షాపులు కొనసాగుతున్నా బాధిత అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చట్టానికి వ్యతిరేకంగా బెల్ట్ షాపులు కొనసాగుతున్నా ఎక్సైజ్ అధికారుల చేతులు తడవడంతోనే అటువైపు చూడలేకపోతున్నారన్న ఆరోపణలు వనవస్తున్నాయి. బెల్ట్ షాపుల నిర్వాహకులు ఒక్క మద్యం సీసాపై 30 రూపాయలు అధికంగా వసూలు చేస్తున్నారని తెలుస్తోంది. ప్రభుత్వం అనుమతి పొందిన మద్యం దుకాణాల నుంచి అక్రమంగా బెల్టు షాపులో మద్యం నిల్వ ఉంచి అమ్మకాలు చేస్తూ ప్రజల అవసరాన్ని ఆసరాగా చేసుకుని రెండు చేతులా దండుకుంటున్నారు.

## ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు



కొమురవెల్లిలో అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, మే 18, ప్రభాతవార్త:**
సిద్దిపేట జిల్లా కేంద్రంలో శనివారం వైశ్యభవన్ కమిటీ, వాసవీ, వనిత క్లబ్‌ల, అర్య వైశ్య మహాసభ మహిళా విభాగం అధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. వైశ్యభవన్‌లో శ్రీ మేరు చక్ర వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో అమ్మవారి పతాకావిష్కరణ చేశారు. కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పంచామృత అభిషేకం, కుంకుపూజాలు ఘనంగా నిర్వహించారు. పుల్లూరి శోభారాణి శ్రీనివాస్ దంపతుల అర్థిక సహాయంతో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వాసవీ, వనితక్లబ్, అర్యవైశ్య మహాసభ మహిళా విభాగం ప్రతినిధులు సుష్మ, గట్టు రవి, పుల్లూరి శివకుమార్, కొమురవెల్లి బుచ్చయ్య, కూర శ్రీనివాస్, గంప కృష్ణమూర్తి, రత్నాకర్,మర్యాల వీరేశం,శ్రీనివాస్, మర్యాల వాణి, పుల్లూరి సుష్మ, హర్షిత తదితరులు పాల్గొన్నారు.

**కొమురవెల్లిలో..**
కొమురవెల్లి మండల కేంద్రంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి అర్యవైశ్య సత్రంలో కొమురవెల్లి అర్యవైశ్య సంఘం ప్రతినిధులు, మండల సభ్యులు వాసవీ మాత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అర్యవైశ్య మహిళా ప్రతినిధులు అమ్మవారికి కుంకుమ పూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో కొమురవెల్లి అర్యవైశ్య మహిళా సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో ఘనంగా శ్రీవీరబ్రహేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు

**నర్సాపూర్ మే, 18. ప్రభాతవార్త :**
నర్సాపూర్ మెదక్ ప్రధాన రహదారిలోని చిన్నచింతకుంట బస్ స్టేజీవద్ద పెద్దచింతకుంట గ్రామశివారులో వెలిసిన శ్రీ వీరబ్రహేంద్రస్వామి ఆలయంలో శనివారం నర్సాపూర్ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం అధ్వర్యంలో శ్రీపోతులూరి వీరబ్రహేంద్రస్వామి 331 వ ఆరాధన మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఆరాధన మహోత్సవంలో బాగంగా విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కమ్మరి కృపాచారి, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు నరేవందర్‌చారిల అధ్వర్యంలో ఆలయ పూజారి వద్ద రాంచంద్రాచారి వేద మంత్రోచ్చరణల మధ్యన శ్రీవీరబ్రహేంద్రస్వామికి అబిషేకం, ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ మేరకు నర్సాపూర్ లోశ్రీపోతులూరి వీరబ్రహేంద్రస్వామి 331 వ ఆరాధన మహోత్సవాలు భక్తి శ్రద్ధలతో, నియమ నిష్టలతో ఘనంగా జరిగాయి. ఈ ఆరాధన కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మసంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి కమ్మరి కృపాచారి, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు నరేవందర్‌చారిల తో పాటు పట్టణ ప్రదాన కారనదర్శి థశరథంచారి, మాజీ అధ్యక్షులు లింగంచారి. అంజయ్యచారి,సభ్యులు వడ్ల ప్రవీణ్‌చారి కమ్మరి సతీష్‌చారి, అనిల్‌చారి, శివచారి, శ్రీనివాస్‌చారి, బ్రహ్మంచారి, కమ్మరి నాగరాజుచారి తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ లక్ష్మి వెంకటేశ్వర కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్న నగేష్‌శెట్కార్

**నారాయణఖేడ్, మే 18 ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్‌శెట్కార్ హాజరయ్యారు. శనివారం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం నగేష్‌శెట్కార్ కాసులబాద సతీష్ పూలమాల శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాసులబాద రాధాకృష్ణ, సాంబయ్య గారి ప్రభాకర్, కాసులబాద లక్ష్మన్, నారా సంగప్ప, జ్ఞానేశ్వర్‌గౌడ్, సంతోష్ అన్నే, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### రామాయంపేటలో కూరగాయ వ్యాపారస్తుల ఆందోళన



వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేస్తున్న కూరగాయల వ్యాపారస్తులు

**రామాయంపేట, మే 18, ప్రభాతవార్త :**
రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో కూరగాయల వ్యాపారస్తులు శనివారం నాడు విక్రయాలు నిలిపివేసి ఆందోళన కార్యక్రమం చేపట్టారు. మున్సిపాలిటీ పరిధిలో సరైన మార్కెట్ సౌకర్యం లేక చర్చి స్థలంలో తాత్కాలికంగా కూరగాయల విక్రయాలు చేసుకుంటున్నామని, సరైన వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ వారు కూరగాయల విక్రయాలు నిలిపివేసి ఆందోళన చేపట్టారు. గత నాలుగు సంవత్సరాలుగా సరైన వసతులు లేక కూరగాయలు విక్రయిస్తున్నామని, అయినప్పటికీ స్థలం యజమానులు తమను కాళీ చేయాలంటూ ఒత్తిడి తీసుకొస్తున్నారని ఆరోపించారు. కూరగాయలు విక్రయించుకునేందుకు సరైన స్థలం చూపించాలని వారు డిమాండ్ చేశారు.

### బిజెపి 10 యేండ్ల పాలనలో ఒరిగిందేమిలేదు : చంద్రశేఖర్

**సిద్దిపేట రూరల్, మే 18, ప్రభాతవార్త :**
దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని అ పార్టీ సీనియర్ నాయకులు సొప్పదండి చంద్రశేఖర్ అన్నారు. శనివారం అయన సిద్దిపేట జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సారి దేశ ప్రజలు కాంగ్రెస్ పాలన కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 13 స్థానాల్లో విజయకేతనం ఎగరవేస్తుందన్నారు. బిజెపి 10 యేండ్ల పాలనలో పేదలకు ఒరిగిందేమిలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు సమాన న్యాయం జరుగుతుందన్నారు. కుల, మతాలను విభజించి పాలిస్తున్న బిజెపి గుణ పాఠం తప్పదన్నారు.

### భూముల విలువ పెంపు నిర్ణయం ఉపసంహరించుకోవాలి

**-రియల్ ఎస్టేట్ వ్యాపార సంఘం జిల్లా అధ్యక్షుడు రాజలింగం**

**సిద్దిపేట రూరల్, మే 18, ప్రభాతవార్త :**
భూముల విలువను పెంచాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిద్దిపేట జిల్లా రియల్ వ్యాపార సంఘం అధ్యక్షులు రాజలింగం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన రియల్ వ్యాపారులతో కలిసి మాట్లాడారు. ఇప్పటికే నత్తనడకలా సాగుతున్న రియల్ వ్యాపారం భూముల విలువ పెంచడంతో పూర్తిగా డీలా అవుతుందన్నారు. భూమి విలువలో 7.5 శాతం రిజిస్ట్రేషన్ వేల్యూ ఉంటుందని భూమి విలువ పెరగడం ద్వారా రిజిస్ట్రేషన్ వేల్యూ పెరుగుతుందన్నారు. దీంతో భూముల అమ్మకాలు కొనుగోలు పూర్తిగా నిలిచిపోతయన్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి 7.5 శాతం ఉన్న రిజిస్ట్రేషన్ చార్జీలను మూడు శాతానికి తగ్గించి భూముల విలువలను అలాగే కొనసాగించాలన్నారు. ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన అందోళనలు చేస్తామన్నారు. సమావేశంలో రియల్ వ్యాపారుల సంఘం ప్రతినిధులు మల్లారెడ్డి, రంగయ్య,దరిపల్లి శ్రీనివాస్, చిన్నా, నర్సింలు, బాలయ్య, ముగిలి శ్రీనివాస్, చింతల యాదగిరి, అడప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయండి : కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి

**హుస్నాబాద్,మే18,ప్రభాతవార్త :** తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు.శనివారం భారతీయ జనతాపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ ఆదేశాల మేరకు ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా రాంగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించారని మండిపడ్డారు.ప్రభుత్వం వెంటనే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో పాటు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు ధాన్యం క్వింటాలుకు 500ల బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రైతులతో కలసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు వెల్దండి రాజేంద్రప్రసాద్,అసెంబ్లీ కోకన్వినర్ వేణుగోపాల్‌రావు,బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేష్,నాయకులు రాయికుంట చందు, సంపత్‌నాయక్,విద్యాసాగర్‌రెడ్డి,చిట్టిగోపాల్‌రెడ్డి,సంతోష్,వరియోగుల అనంతస్వామి తదితరులు పాల్గొన్నారు.

### చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**-జూనియర్ సివిల్ జడ్జ్ శివరంజిని**



మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జ్ శివరంజిని

**అక్కన్నపేట,మే18,ప్రభాతవార్త :** చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని హుస్నాబాద్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి శివరంజిని అన్నారు.శనివారం మండలంలోని మోత్కులపల్లి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి మాట్లాడుతూ గ్రామాలలో ఎక్కువగా భూముల కొట్లాటలు,మద్యం సేవించి వాహణాలు నడిపి కేసుల పాలై ఆర్థికంగా నష్టపోవడంతో పాటు జైలు పాలవుతున్నారని గుర్తు చేశారు.ఇలాంటి కార్యక్రమాలకు దూరంగా ఉండాలని తాగే ముందు వారి కుటుంబ పరిస్థితులు ఆలోచించాలన్నారు.భూముల కొట్లాటలో ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం లాంటివి చేసుకుని పోలీస్ స్టేషన్లు,కోర్టుల చుట్టూ తిరిగే బదులు పెద్ద మనుషుల సమక్షంలో పరిష్కరించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మురళీమోహన్,స్పెషల్ ఆఫీసర్ కవికుమార్,అక్కన్నపేట ఎస్ఐ తాండ్ర వివేక్‌తో పాటు న్యాయవాదులు పాల్గొన్నారు.

### ఎల్లమ్మ తల్లి జాతర ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ

**హుస్నాబాద్‌టౌన్,మే18,ప్రభాతవార్త**
హుస్నాబాద్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి జాతర ఆహ్వాన పత్రికతో పాటు గోడ పత్రికలను ఆ దేవాలయ చైర్మెన్ పూదరి లక్ష్మీనారాయణగౌడ్,ఆలయ కార్యనిర్వాహకులు కిషన్‌రావు, ధర్మకర్తలతో కలసి శనివారం రోజున ఆలయం ప్రాంగణంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్వహించబోయే జాతర ఈనెల 23 నుండి వచ్చేనెల 22 వరకు కొనసాగుతుందన్నారు.భక్తులు పెద్ద ఎత్తున హాజరై జారతను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పున్న సమ్మయ్య, పచ్చిమట్ల స్వప్నజగధీశ్వర్,బత్తిని లక్ష్మయ్యగౌడ్,వీరయ్య, పరమేశ్వర్, లక్ష్మయ్య,రాజయ్య,చంద్రమౌళి అర్చక, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

### సామూహిక కుంకుమార్చనలు

**పెద్దశంకరంపేట, మే18 ప్రభాతవార్త:** వాసవి కన్యకా పరమేశ్వరీ జయంతి సందర్భంగా శనివారం స్థానిక ఆర్య వైశ్య సంఘం భవనంలో ఆర్య వైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. బ్రాహ్మణులచే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి పీఠం ఎదుట కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షురాలు రాగం అర్చన మాట్లాడుతూ అహింసా మార్గమే మానవాళికి శ్రేయస్కరమన్నారు. ఆర్య వైశ్యులు శ్రీ వాసవి మాత జన్మ స్థలమైన పెనుగొండ వాసవి మాతను పవిత్రంగా భావిస్తూ దర్శించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్య వైశ్య సంఘం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఘనంగా రంగనాయక స్వామి జాతర ఉత్సవాలు ప్రారంభం



బండ్ల ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

**కొల్చారం, మే18 ప్రభాతవార్త:**
కొల్చారం మండల పరిధిలోని రంగంపేటలో శనివారం రంగనాయక స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వైశాఖ దశమి నుండి పౌర్ణమి వరు ఈ ఉత్సవాలను ప్రతి సంవత్సరం రంగనాయక స్వామి ఆలయ కమిటీ, భక్త బృందం, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా రంగనాయక స్వామికి రంగురంగుల పచ్చని తోరణాలతో అలంకరించిన బండ్లను శివసత్తుల నృత్యాలు, డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగించారు. ఉదయం స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు వేదమంత్రోచ్చరణల మధ్య జరిపారు. భక్తులు ఉదయం నుండి స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి మొక్కులు చెల్లించుకున్నారు.

### అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేయాలి : డిఈవో రాధాకిషన్



నర్సాపూర్‌లో అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న డిఈవో రాదాకిషన్ తదితరులు

**నర్సాపర్ మే, 18. ప్రభాతవార్త :**
అమ్మ ఆదర్శ పాఠశాలకు సంబందించిన పనులన్ని ఈ నెలాఖరు వరకు పూర్తి చేయాలని డిఈవో రాధాకిషన్ అన్నారు.శనివారం నర్సాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలలకు సంబందించిన సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా డిఈవో రాధాకిషన్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల ఆఖరు వరకు అమ్మఆదర్శ పాఠశాలలకు సంబందించిన పనులన్ని వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఇందకు సంబందించిన సహాయ సహకారాలు అంజేస్తామన్నారు.ఈ మేరకు అమ్మ ఆదర్శ పాఠశాలలకు సంబందించిన విషయాలను ఆయన క్లుప్తంగా వివరించారు. అనంతరం ఎంఈవో బుచ్యానాయక్ మాట్లాడుతూప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకొని అమ్మఆదర్శ పాఠశాలల పనులన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు.ఈ మేరకు ఈ పాఠశాలలో ఎలక్ట్రీషియన్,సివిల్ వర్క్స్ వాటర్ సంప్‌తదితర మైనర్ రిపేర్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో డిఈవో రాధాకిషన్, ఎంఈవో బుచ్యానాయక్, లతో పాటు ఏఎంఓ సుదర్శన్ మూర్తి,ఏఎస్‌వో నవీన్,ఎంఎన్‌వో, కాంప్లెక్స్ హెచ్ ఎం లు,నర్సాపూర్ మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### అహ్మద్‌నగర్‌లో అనుమానాస్పద స్థితిలో బాలిక మృతి

**నర్సాపూర్ మే, 18. ప్రభాతవార్త :**
అనుమానాస్పద స్థితిలో ఏడేళ్ళ బాలిక మృతి చెందిన సంఘటన నర్సాపూర్ మండల పరిధిలోని అమ్మద్‌నగర్ గ్రామంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. ఈ సంఘటన వివరాలు గ్రామస్తుల కథనం ప్రకారం ఇలా వున్నాయి..అహ్మద్‌నగరన గ్రామానికి చెందిన నీరుడి మల్లేషం మంజుల దంపతులు వ్యయసాయం చేస్తు పొలం పనులు చేసుకుంటు జీవనం కొనసాగిస్తున్నారు. ఈదంపతులకు ఏడేళ్ళ బాలిక ఇందు(7) అనే కూతురు ఉందిని తెలిపారు.ప్రతి రోజు మాదిరిగానే శుక్రవారం ఈ దంపతులు ఇద్దరు పొలం పనులకువెళ్లడం జరిగిందని తెలిపారు.సాయంత్రం వారు ఇంటికి తిరిగి వచ్చె సరికి వాళ్ల కూతురు ఇందు ఇంట్లో అపస్మారక స్థితిలో పడిఉందని తెలిపారు. ఈ క్రమంలోచుట్టు పక్కల వారు వచ్చె చూసే వరకు చిన్నారి ఇందు అప్పటికే మృతిచెంది విగతజీవిగా పడి ఉందన్నారు.తన కూతురు ఇందు మృతి చెందిందన్న విషయం తెలియగానే ఆ తల్లిదండ్రులు భోరున విలపించారు.వారి దు:ఖాన్ని ఆపడం ఎవరి తరం కాలేదు. ఈ మేరకు పాము కాటుకు గురయ్యె చిన్నారి ఇందు మృతి చెంది ఉంటుందని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు

### పలుగుమీది నల్లపోచమ్మ దేవాలయంలో కొబ్బరికాయ,పులిహోర వేలం

**హత్నూర మే 18,ప్రభాతవార్త:**
హత్నూర మండలం శేర్‌ఖాన్‌పల్లి గ్రామం పరిధిలోని పలుగుమీది నల్లపోచమ్మ దేవాలయంలో శనివారం కొబ్బరి కాయలు, లడ్డు,పులిహోర వేలం పాట నిర్వహించినట్లు దేవాలయం ఇఒ శశిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. కొబ్బరి కాయల వేలంను ప్రవీన్‌గౌడ్ 9లక్షల 25వేలకు,లడ్డుపులిహోర వేలంను సుంకరి సుధాకర్ 4లక్షల 15వేలకు వేలంలో పోందారని తెలిపారు. వేలంపాటలో, వేలందారులతో పాటు గ్రామస్థులు,అలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మండలానికి 180 క్వింటాళ్ల జనుము విత్తనాలు

**-రేపటి నుంచి రైతులకు పంపిణి**

**న్యాల్‌కల్, మే 18, ప్రభాతవార్త:** మండలానికి సరఫరా అయిన 180 క్వింటాళ్ల జనుము విత్తనాలు ఆయా గ్రామాల్లోని రైతులకు ఈ నెల 20వ తారీఖు నుంచి పంపిణికి సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారిణి లావణ్య తెలిపారు. క్వింటాళు జనుము ధర 9050 రూపాయలు కాగా ప్రభుత్వం 5430 రూపాయల సబ్సిడీని భరిస్తూ రైతులకు 3620 రూపాయలకు క్వింటాళు జనుము విత్తనాలు అందించనున్నామన్నారు. 40 కిలోల బస్తాకు 1448 రూపాయలు అందించి ఆధార్ కార్డు, పట్టాపాసుపుస్తకాలతో మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని ఎరువుల విక్రయ కేంద్రానికి చేరుకుని జనుము విత్తనాలు అందుకోవాలని ఏఓ లావణ్య రైతులకు సూచించారు.

### కమ్యూనిటీ సెంటర్‌లో విద్యార్థులకు యోగాసనాలు

రామచంద్రాపురం, మే 18, ప్రభాతవార్త: చిన్నారుల, విద్యార్థుల ఆసక్తిని దృష్టిలో పెట్టుకుని కమ్యూనిటీ సెంటర్ ద్వార క్రీడలు,సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు, సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా బిహెచ్ఈఎల్, రామచంద్రాపుం పరిధిలోని చిన్నారులు, విద్యార్థులు ఆయా రంగాల్లో శిక్షణ అందుకుంటున్నారు.శనివారం కమ్యూనిటీ సెంటర్‌లో సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లో పాల్గొనే పిల్లలతో పాటు వి శ్రీనివాస్‌రావు,చంద్రశేఖర్, కమ్యూనిటీ సెంటర్ అధ్యక్షులు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి మాయ బ్రహ్మ,జాయింట్ సెక్రటరీ, అధికారులు పాల్గొన్నారు.

### విద్యుత్ ఎస్ఈ కార్యాలయంలో ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం

**సిద్దిపేట రూరల్, మే 18, ప్రభాతవార్త :**
ప్రజల నిత్య అసవరమైన విద్యుత్‌ను సరఫరా చేయడంలో నిత్యంపని ఒత్తిడిలో ఉండే విద్యుత్ ఉద్యోగుల కోసం హైదారాబాద్ యశోద హాస్పిటల్ అధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్ఈ కార్యాలయంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు విద్యుత్ ఎస్ఈ మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉద్యోగులకు, సిబ్బందికి కార్డియాలజీ,అర్థోపెడిక్,పల్మోనోలజీ స్క్రీనింగ్‌తో పాటు బీపీ, షుగర్ పరీక్షలు, ఈసీజీ, టు డిఇగో, బోనే మినరల్ డెన్సిటి, పిఎఫ్‌డి టెస్టులు నిర్వహించినట్లు తెలిపారు. 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారని అయన వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ సత్యసుధీష్, డాక్టర్ సోమేశ్ మంజునాథ్,డాక్టర్ అమర్, వినయ్‌కుమార్, డాక్టర్ ప్రశాంత్,డాక్టర్ రాధికలు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డీఈలు మహేష్, శ్రీనాథ్, ఏడీఈలు గంగాధర్, సంతోష్, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


### విద్యార్థుల జీవితంలో టెన్త్, ఇంటర్ చాలా కీలకం

**-అల్ ఇండియా ఐడల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యాఖినోద్దిన్**

**సిద్దిపేట రూరల్, మే 18, ప్రభాతవార్త:** విద్యార్థుల జీవితంలో పదో తరగతి, ఇంటర్ చాలా కీలకమని ఒక లక్ష్యం ఏర్పరచుకొని ముందుకు సాగితే విజయం వరిస్తుందని అల్ ఇండియా ఐడల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యాఖినోద్దిన్ విద్యార్థులకు సూచించారు. అల్ ఇండియా ఐడల్ టీచర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో శనివారం ఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదో తరగతి, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన ముస్లిం మైనార్టీ విద్యార్థులను ఘనంగా సన్మానించి ప్రశం పత్రాలతో పాటు నగదు రివార్డును అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జీవితంలో ఎదగాలంటే అత్మ విశ్వసంతో ముందుకు సాగాలన్నారు. ఎవరిపై అధారపడకుండా తమకంటూ ఒక లక్ష్యం ఏర్పర్చుకోవాలన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. ఉపాధ్యాయుల దిశ నిర్దేశంలో ఉజ్వల భవిష్యత్తులో అడుగు పెట్టాలన్నారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఇబ్రహీం, జుబేర్, అయిట సంస్థ మీడియాకో-అర్డినేటర్ నసీరుద్దీన్, అబ్దుల్ ఖుద్దుస్, కమాల్ పాల్గొన్నారు.

### ఘనంగా కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు

**-పూజలు చేసిన ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లు**



కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, మే 18, ప్రభాతవార్త:** ఆర్యవైశ్యుల ఆరాధ దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి ఉత్సవాలను శనివారం భారతీ నగర్ డివిజన్ పరిధిలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేను ఆలయ కమిటి బాధ్యులు ఘనంగా సన్మానించారు. నియోజకవర్గంలోని ఆర్యవైశ్యుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్‌లు సింధు ఆదర్శ్‌రెడ్డి, బూరుగడ్డ పుష్పనగేష్, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్, బిఆర్ఎష్ నాయకులు పరమేశ్ యాదవ్, కుమార్ గౌడ్, ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.

### సబ్సిడీపై జీలుగ విత్తనాలు సిద్దం

**కొండపాక, మే 18, ప్రభాతవార్త**
భూసారాన్ని పెంచి నెలలో చౌడును తగ్గిచడానికి పచ్చిరొట్టె విత్తనాలు ఎంతో ఉపయోగపడతాయని మండల వ్యవసాయ అధికారి ప్రియాదర్శిని తెలిపారు. వెలికట్ట క్రాస్ రోడ్డులోని అగ్రోస్ కేంద్రంలో రైతులకు పచ్చిరొట్టె ఎరువులు జీలుగా, జనుము విత్తనాలు 60 శాతం సబ్సిడితో రైతులకు శనివారం నుండి అందుబాటులో ఉంచినట్లు అమె తెలిపారు. జీలుగా 30 కిలోల సంచి ధర రూ॥ 1130. జనుము విత్తనాలు 40 కిలోల సంచికి రూ॥ 1430 ఉంటుందన్నారు. విత్తనాలు కావాల్సిన రైతులు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ కాఫీలు తీసుకెళ్లి విత్తనాలు సబ్సిడిపై కొనుగోలు చేయాలని సూచాంచారు.

### బిఆర్ఎస్ ఓర్వలేకనే బురదజల్లే ప్రయత్నం చేస్తుంది

**కొండపాక, మే 18, ప్రభాతవార్త :** ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వనికి వస్తున్న అధారనను చూసి ఓర్వలేకనే ప్రభుత్వం పై బిఅర్ఎస్ పార్టీ బురదచల్లె ప్రయత్నం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు వాసరి లింగరావు అన్నారు. వెలికట్ట క్రాస్ రోడ్డులో అయన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అనంతుల నరేందర్, పిఏసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్‌తో కలిసి మాట్లాడారు. గత 10 సంవత్సరాల్లో చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేయడానికి ముందుకు సాగుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అగస్టు 15లోపు రైతు రుణా మాఫీ చేయడంతోపాటు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను కూడా అమలు చేయడానికి సిద్దమైనందుకు వారు హర్షం వ్యక్తం చేశారు. అకాల వర్షాల కారణంగా తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులకు సీఎం అదేశించడం సంతోషకరమైన విషయమన్నారు. రైతులు ఇతర పార్టీల నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. రైతులు పండించిన సన్న బియ్యనికి రూ॥ 500 బోనస్ ప్రకటించడంతో రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపోయిందన్నారు. సమావేశంలో పెద్దంకుల శ్రీకాంత్, మూడోజు సిద్దులు, మంగళి శ్రీను, కొండ్ర నరేందర్, మెరుగు ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఖేడ్ గిరిజన గురుకులంలో ఇంటర్‌లో ప్రవేశానికి స్పాట్ కౌన్సిలింగ్

**నారాయణఖేడ్, మే 18 ప్రభాతవార్త:** తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళాశాల నారాయణఖేడ్ సంగారెడ్డి జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల కొరకు గిరిజన విద్యార్థులు హైదారాబాద్‌లో జరిగే స్పాట్ కౌన్సిలింగ్ కు విద్యార్థులు హాజరుకావాలని నారాయణఖేడ్ గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సల్ల విజయ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో మిగిలిన సీట్లకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. స్పాట్ అడ్మిషన్ల కొరకు ఈనెల 23వ తేదిన ప్రాంతీయ సమన్వయ అధికారి కార్యాలయం, మానస హీల్స్, రాజేంద్రనగర్, రంగారెడ్డి జిల్లా తెలంగాణ గిరిజన గురుకులంలో ఉదయం 10.30 గంటలకు విద్యార్థులు హాజరుకావాలని ఆయన కోరారు. విద్యార్థులు తమ ఒర్జినల్ సర్టిఫికెట్లతోపాటు రెండు సెట్ల జిరాక్సు కాపీలు తీసుకుని రావాలన్నారు. మిగతా వివరాలకు సెల్‌నెం. 8333925393, లేదా 7382931496కు సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు.